నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
గురువారం
05.03.2026

# భారతి నగర్ లో హోలీ వేడుకలు

**పటాన్ చెరు నీలగిరి వార్త.**

భారతీ నగర్ డివిజన్లోని ఎంఐజి విద్యుత్ నగర్ కాలనీలో ఈ పార్క్, జై మాత గ్రౌండ్లో ఎం సురేందర్ టీం నిర్వహించిన హోలీ మహోత్సవం కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మధు, శ్రీకాంత్ , అధిక సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొనీ ఒకరిపైకరు రంగులు చల్లుకొని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి హోలీ మహోత్సవం ఘనంగా నిర్వహించిన సురేందర్ , వారి టీం వారిని అభినందించారు. రంగుల పండుగను పిల్లలు పెద్దలు అందరూ కలిసి జాగ్రత్తగా జరుపుకోవాలని కోరారు.భారతి నగర్ డివిజన్లోని ఎల్ఐజీ కాలనీలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ పండుగలో గీత, శైలజ, బసమ్మ ,రాజేశ్వరి, మల్లేశ్వరి, లక్ష్మి, మధు ,కవిత తదితర కాలనీవాసులు కలిసి హోలీ పండుగను ఘనంగా జరుపుకన్నారు.





# శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయం 22వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్ బాగ్, అనంత సరస్వతి నగర్ నందు వెలసిన శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయం 22వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో పాల్గొన్న ముఖ్య అతిథి మైనంపల్లి హనుమంతరావు మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు, నక్క ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర సీనియర్ నాయకులు మన్మోహన్ రావు, మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, వెంకట్ రెడ్డి.వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ రావు, వినోద్, సతీష్, కపిలేశ్వర్, సంపత్ గౌడ్, ప్రసాద్ మరియు పార్టీ సీనియర్ కార్యకర్తలు.నాయకులు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు పలికారు.స్థానిక భక్తులు మరియు పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# హఫీజ్ పేట్ డివిజన్లో ప్రజాసమస్యలపై బి ఆర్ ఎస్ పార్టీ పాదయాత్ర కార్యక్రమం

**హపీజ్ పేట్ నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు హఫీజ్‌పేట్ డివిజన్ ప్రజయ్ సిటీ లో ఉద్యమకారులు సీనియర్ నాయకుల అద్వర్యం లో ముఖ్య ఆదితులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయి బాబా చందానగర్ డివిజన్ మాజి కార్పొరేటర్ బొబ్బా నవత రెడ్డి , వాల హరీష్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేసి ప్రజా సమస్యలపై పాదయాత్ర ప్రారంభించారుఉఅనంతరం హఫీజ్‌పేట డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ అద్వర్యంలో ప్రజయి సిటీ లోని గౌతమ్, మహేష్, నాగరాజ్ గౌడ్, నాగేశ్వర్ రావు, సంపత్, రమేష్, నాయుడు మరియూ కాలనీ అసోసియేషన్ వారి సహకారంతో హోలీ పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, మమత, జమీర్ జనార్ధన్ గౌడ్, బాబుమీయ, రవీందర్, సాబెర్, శ్రీకాంత్ పార్నంది, అల్లావుద్దీన్ , శ్రీకాంత్ , బాబు మోహన్ మల్లేష్ , వేణుగోపాల్ రావు , గణేష్ , ఈశ్వర్ , యాది, సలీం, సంతోష్ , మజీద్, గౌస్, మెరాజ, మసూద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమలో పడ్డ నేతలు..

## - ఐ లవ్ యూ వివేక్ - బాల్క సుమన్..

## - బాల్క నా చిన్న తమ్ముడు - మంత్రి వివేక్..

## - చందమామ కథగా తెరకెక్కనున్న చెన్నూరు ఆధిపత్యపోరు...





**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

ఆదిలాబాద్ జిల్లా జైలు నుంచి 16 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ అనంతరం బుధవారం కండిషన్ బెయిల్ పై విడుదలైన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కు ఉదయం జైలు ముఖద్వారం వద్ద నుండి క్యాతనపల్లి లోని తన నివాసం వరకు అడుగు అడుగున జయజయ ధ్వనులతో స్వాగతం పలికారు గులాబీ శ్రేణులు. ఈ సందర్భంగా సుమన్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుమన్ మాట్లాడుతూ సీపీఐ నాయకులకు, అనుబంధ యూనియన్ నేతలకు, గులాబీ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన తమ కౌన్సిలర్లను లొంగదీసుకునే ప్రయత్నాలు చేయడం జరిగిందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకున్న మంత్రిపై తమ నిరసన వ్యక్తం చేసినందుకు విడతల వారిగా 25 మంది పై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని జైలులో 16 రోజులు నిర్బంధించరని అన్నారు. మమ్మల్ని కొట్టడం మా నాయకుల పై కేసులు పెట్టడం ద్వారా మంత్రి వివేక్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళు చల్లబడ్డయా అని అన్నారు. మా పార్టీ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ పై కేసు పెట్టారని, నన్ను జైల్లో ఇబ్బందులకు గురి చేశారని జైలు మాన్యుల్ ప్రకారం కనీస సదుపాయాలు లేకుండా, అవసరాలైన పేపర్, పుస్తకం ఇవ్వలేదని, కనీసం దుప్పటి కోసం మా లాయర్ మూడు రోజులు యుద్ధం చేయాల్సి వచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రి పైశాచిక ఆనందం కోసం అక్రమ కేసులు పెట్టారని ఇప్పటికైనా కక్ష తీరిందా అంటూ ముఖ్యమంత్రి, మంత్రి క్యాతనపల్లి ప్రజల తీర్పును గౌరవించండి అని అన్నారు. 17వ తేదీన జరిగిన కౌన్సిలర్ల ప్రమాణం, చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలకు సంబంధించిన కార్యాలయం వెలుపల జరిగిన వీడియో దృశ్యాలు బహిర్గతం చేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి, రాష్ట్ర ఎన్నికల అధికారి ఎందుకు వీడియో బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకున్న మంత్రి పై కేసు ఎందుకు పెట్టలేదని 144 సెక్షన్ అంటూ మా పై నిబంధనలు పెట్టటం మాపై రాళ్లు విసిరిన వారి పై ఎందుకు కేసులు పెట్టలేదని అన్నారు. మా పై దాడి చేసిన కాంగ్రెస్ వాళ్ళ వీడియోస్ ఉన్న వారి పై కేసులు ఎందుకు పెట్టలేదని చట్టం కాంగ్రెస్ పార్టీకి చుట్టం అయిందని మండిపడ్డారు. పోలీస్ అధికారి డిసిపి నుండి రామకృష్ణాపూర్ ఎస్సై శ్రీధర్ వరకు ఏ.సీ.పీలు సి.ఐలు వరకు అందరు విశాఖ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ గా పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ నుండి ఎమ్మార్వో ఎన్నికల అధికారి విశాఖ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఆరోపణలు చేశారు. జిల్లా యంత్రాంగం విశాఖ సంస్థ ఉద్యోగులుగా వ్యవహరించడం సిగ్గుచేటు అంటూ గెలుపొందిన 14 మంది కౌన్సిలర్లను లొంగదీసుకునే ప్రయత్నాలు చేస్తూ వారి బంధువులు, స్నేహితులు తెలిసిన వాళ్ళ దగ్గరికి వెళ్లి పోలీసులు సుమన్ పై కిడ్నాప్ కేసులు పెట్టాలని అడగడం జరుగుతుందని ఆరోపించారు. 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న మా నాయకుడు ఇంటిపై సింగరేణి అధికారులు దౌర్జన్యం చేయడం పరాకాష్ట అన్నారు. బ్లాంక్ చెక్కులు ఇచ్చిన కమిట్మెంట్ మీదే ఉన్న కమ్యూనిస్టు నాయకులను మెచ్చుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లజ్జగా వ్యవహరించడం సిగ్గుచేటు అంటూ పోలీస్ డిపార్ట్మెంట్ పరువు పోతుందని పోలీసులు క్యాతనపల్లి కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లు అయ్యారు అంటూ ప్రజల తీర్పును పోలీసులు కాంగ్రెస్ కలిసి కాలరాస్తుంటే ఈ ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. అక్కడ రేవంత్ నియంత, ఇక్కడ చోటా నియంత వివేక్ అని ఇక ఎన్నికలు ఎందుకు అని అన్నారు. బాల్క సుమన్, ఐ లవ్ యూ వివేక్, ఐ లవ్ యు వివేక్, ఐ లవ్ యు అంటూ తన ప్రేమ వ్యక్తం చేయడం విశేషంగా మారింది.

### బాల్క నా చిన్న తమ్ముడు - మంత్రి వివేక్..

సుమన్ ఆరోపణల పై స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ చట్టం ఎవ్వరికి చుట్టం కాదని స్పష్టం చేశారు. మంత్రి, ఎంపీ వాహనం పై దాడి చేయడం ప్రజాస్వామ్యం పై దాడి అని అన్నారు. సుమన్ పై కేసులు నమోదు చేసింది పోలీసులు అని పోలీసుల పై దాడి చేసింది ఎవ్వరు అంటూ వివేక్ ప్రశ్నించారు. ఐ లవ్ యూ వివేక్ అంటూ సుమన్ వ్యాఖ్యలకు మంత్రి వివేక్ స్పందిస్తూ సుమన్ తన చిన్న తమ్ముడు అన్నారు. పిల్లల కథల్లో రొట్టె ముక్క కోసం రెండు పిల్లులు గొడవ పడుతుండటం పిల్లుల తెలివి తక్కువతనాన్ని ఆసరా చేసుకున్న వానరం చతురత తెలియజేస్తుంది. రెండు పిల్లులకు రొట్టె ముక్క సమానంగా పంచుతానని వానరం నమ్మించి చివరికి రొట్టె మొత్తాన్ని తానే తిని పిల్లులను మోసం చేస్తుంది. ప్రస్తుతం చెన్నూరు నియోజకవర్గంలో ఉప్పు నిప్పులా మారిన మంత్రి వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ల తీరుకు చాపకింద నీరులా మూడో వ్యక్తి సరికొత్త ఎత్తుగడలతో రాజకీయాలకు తెర తీయడం రెండు పిల్లులు నడుమ అవకాశం సొంతం చేసుకుంటున్న కోతి మాదిరిగా మారింది. మారనున్న చెన్నూరు రాజకీయాలతో కొందరు సో కాల్డ్ నాయకులు ఇప్పటికే లోపాయికారీ ఒప్పందాలు చేసుకోవడం కనిపిస్తుంది..

# ప్రాణం విలువైనది - ప్రయాణం భద్రంగా సాగనివ్వండి:

## Arrive Alive అవగాహన సదస్సు

- డ్రైవర్ల కంటి వెలుగు
- కుటుంబాలకు భరోసా: కామారెడ్డి పోలీసుల ఉచిత వైద్య శిబిరం
- ఒక్క చిన్న పొరపాటు.. ఒక నిండు జీవితానికి ముగింపు కావొద్దు.
- జిల్లా ఎస్పి శ్రీ యం రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా క్షేమంగా ప్రతిఒక్కరూ తమ ఇళ్లకు చేరుకోవాలనే లక్ష్యంతో గౌరవ డీజీపీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ూతీతీఱవ ూశ్రీఱవ" ( క్షేమంగా తిరిగి రండి) కార్యక్రమాన్ని కామారెడ్డి డిఎస్పి కార్యాలయంలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యం. రమేష్ చంద్ర ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని కీలక ప్రసంగం చేశారు.
ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 136 మంది డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, వైద్యుల సహకారంతో సుమారు 20 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. చికిత్సలు అవసరమైన వారికి డోనర్ల సహకారంతో పోలీస్ శాఖ తరపునే చికిత్స చేయించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎవరినీ వదిలిపెట్టవని, ఒక కుటుంబ యజమాని ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబానికి కోలుకోలేని నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు గత ఏడాది కాలంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రతి నెల చివరి వారంలో "ూతీతీఱవ ూశ్రీఱవ క్షేమంగా తిరిగి రండి" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.ఈ నెలలో ప్రత్యేకంగా డ్రైవర్ల కంటి చూపుపై దృష్టి సారించినట్లు ఎస్పీ తెలిపారు. వయస్సు పెరిగే కొద్దీ చూపు మందగించడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఉంటుందని, అందుకే డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.పోలీస్



శాఖ చేపడుతున్న చర్యల ఫలితంగా జిల్లాలో రోడ్డు ప్రమాద మరణాల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడుతున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. ఫిబ్రవరి 2024లో 22 మరణాలు నమోదు కాగా, ఫిబ్రవరి 2025లో 14 మరణాలు, ఫిబ్రవరి 2026లో 12 మరణాలు మాత్రమే నమోదయ్యాయని వెల్లడించారు. "ఒక్క ప్రాణం కాపాడినా ఒక కుటుంబంలో వెలుగు నింపినట్లే" అని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ లేదా సీట్ బెల్ట్ ధరించకపోవడం, అతి వేగంగా వాహనం నడపడం వంటి తప్పులు చేయవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవరచుకుని, ఎదుటివారి తప్పులను కూడా గమనిస్తూ అప్రమత్తంగా వాహనం నడపాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, పట్టణ ఎస్‌హెచ్ఓ నరహరి, ట్రాఫిక్ ఎస్ఐ మహేష్, దేవునిపల్లి ఎస్ఐ రంజిత్ తదితర పోలీస్ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం బయట పడుతుందని భయంతో హత్య

- 24 గంటల్లో మహిళా హత్య కేసులు చేదించిన పోలీసులు
- మోమిన్ పెట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.వెంకట్ నవాబు పేట్ ఎస్సై. పుండ్లిక్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**







నవాబ్ పేట్ మండలం యెల్లకొండ గ్రామ శివారులో చోటుచేసుకున్న మినపల్లి బాలామణి భర్త పేరు రాములు నివాసం శంకరపల్లి గ్రామం అనే మహిళ హత్య కేసును పోలీసులు 24 గంటల వ్యవధిలో విజయవంతంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది.తేదీ 02.03.2026 న నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యెల్లకొండ గ్రామ శివారులో ఒక మహిళ మృతదేహం లభ్యమైన విషయం తెలియగానే వెంటనే స్తానిక యస్ ఐ జి పుండలిక్ మృతురాలు కుమారుడు అయిన మినపల్లి శేఖర్ తండ్రి పేరు రాములు నివాసం శంకరపల్లి గ్రామం స్వస్తలం: ఏతరాజపల్లి గ్రామం నవాబ్ పేట్ మండలం పిర్యాదు మేరకు నమోదు చేసి జి. వెంకట్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మొమిన్‌పేట్ సర్కిల్ , తదుపరి విచారణ నిమిత్తం నివేదిక ఇవ్వడం జరిగింది, . దర్యాప్తులో భాగంగా శాస్త్రీయ, సాంకేతిక సమాచారంతో నిందితుడు నాయకుడి శ్రీనివాస్ (వయస్సు: 46 సంవత్సరాలు) నివాసం శంకర్పల్లి సొంతవూరు యెల్లకొండ గ్రామ ను గుర్తించి అరెస్ట్ చేసి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, వికారాబాద్ ముందు హాజరు పరచి రిమాండ్‌కు పంపించడం జరిగింది.ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితుడు మృతురాలికి గతంలో పరిచయం ఉండేది. వ్యక్తిగత విభేదాలు వారి ఇరువురి మద్య గల సంబంధం బయటపడుతుందనే భయంతో నిందితుడు ఈ దారుణానికి పాల్పడినట్లు తేలింది. వ్యక్తిగత ద్వేషం కారణంగా నిదితుడు ప్లాన్ ప్రకారం ఈ నేరం చేసినట్టు గుర్తించారు. ఈ కేసులో మృతురాలు ధరించిన బంగారు మరియు వెండి ఆభరణాలు, మొబైల్ ఫోన్ గుర్తుతెలియని వ్యక్తి ఫిర్యాదు అమ్మను చంపి అపహరించినట్లు ఫిర్యాదులో పేర్కొనబడింది. దర్యాప్తులో భాగంగా నిందితుడు నాయకుడి శ్రీనివాస్ వద్ద నుండి మృతురాలుకి సంబందిచిన మొత్తం అపహరించిన ఆస్తిని పోలీసులు తిరిగి రికవరీ చేయడం జరిగింది .ఈ కేసును వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఐపీఎస్ వికారాబాద్ డియస్ పి ఎన్. శ్రీనివాస్ రెడ్డి నిరంతర పర్యవేక్షణలో జి. వెంకట్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మొమిన్‌పేట్ సర్కిల్ వేగవంతంగా దర్యాప్తు చేసి నిందితుడిని చట్టపరమైన ఆధారాలతో అదుపులోకి తీసుకోవడం జరిగింది.ఇట్టి సందర్భంగా జి. వెంకట్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతి తీవ్రమైన నేరాన్ని శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక విశ్లేషణ చట్టపరమైన ప్రమాణాలతోనే దర్యాప్తు చేయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయడం పోలీసుల ముఖ్య బాధ్యత అని, మహిళలపై నేరాల విషయంలో జీరో టాలరెన్స్ విధానం పాటించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ సూచించినట్లు తెలిపారు.

# రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్.. 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ..!!



రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది.

ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది.

**సన్న బియ్యం నిల్వల సామర్థ్యంపై**

**ఆందోళన:**

దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు, సాధ్యాసాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది.

**సమస్యలు:**

ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అనుభవాల దృష్ట్యా అనేక సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతోపాటు.. డీలర్లు, హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వర్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 15-20 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉంది.

# వాడి వేడిగా కొనసాగిన నార్మల్ డైరీ 24వ,సర్వసభ్య సమావేశం

**హయత్ నగర్ నీలగిరి వార్త :**



నల్లగొండ - రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంస్థ(నార్మల్) 28వ సర్వసభ్య సమావేశం మంగళవారం హయత్ నగర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. సంస్థను కష్టాల నుండి గట్టెక్కించేందుకు జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందంపై సమావేశంలో ప్రధానంగా చర్చ కొనసాగింది. ఈ సందర్భంగా చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సంస్థ మనుగడ కోసమే ఎన్డిడిబి తో ఒప్పందం కుదుర్చుకున్నామని, సంస్థకు పూర్వ వైభవం తీసుకురావడానికి ఈ ఒప్పందం అన్నారు. ఆ సంస్థ సహకారంతో ప్రత్యేక నిధులు వెచ్చించి పాల ఉత్పత్తి రైతులకు చెల్లించాల్సిన బకాయిలను, ఉద్యోగులకు ఇవ్వాల్సిన జీతాలను చెల్లిస్తామన్నారు. ఈ ఒప్పందంపై మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సంస్థ ప్రయోజనాలకు విరుద్ధంగా నిర్ణయాలు ఉన్నాయంటూ వాళ్లు మండిపడ్డారు. రైతులు సైతం తమకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని పట్టుపట్టడంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సుమారు 350 మంది పాల సహకార సంస్థల చైర్మన్లు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను చైర్మన్ గా ఉన్న సమయంలో సంస్థను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని, ఇప్పుడు ఎలా నష్టాల్లో ఉంటుందని ప్రశ్నించారు. అనంతరం చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తాను పదవీ ఆకాంక్షతో ఈ పదవి చేపట్టలేదని, రైతుల సంక్షేమానికి చైర్మన్గా బాధ్యతలు తీసుకున్నానని తెలిపారు. మదర్ డైరీలో అనధికార ఉద్యోగస్తుల నియామకమే పెద్ద భారంగా మారిందని, ఉద్యోగస్తుల నియామకం ఏ ప్రాతిపదికన చేపట్టారని వారు మాజీ చైర్మన్ లను సూటిగా ప్రశ్నించారు. డైరీ అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీహరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఎన్ టి డి పి తో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. రైతులకు చెల్లించాల్సిన బకాయిల కోసం వెంటనే 10 కోట్ల రూపాయలు ఇవ్వమని ఎన్డిడీపీని కోరినట్లు చెప్పారు. ఈ ఒప్పందంతో ఎలాంటి నష్టం లేదని మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు. నార్మల్ పాలకవర్గం ద్వారా పాల సేకరణ చేయాలని, మార్కెటింగ్ దాము చూసుకుంటామని షరతులు విధించారన్నారు. త్వరలో ఎన్డిడీపీ అధికారుల బృందాన్ని పంపించి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు. ఈ సమావేశంలో నార్మల్ ఎండి కాటిపల్లి లింగారెడ్డి, బోర్డు డైరెక్టర్లు జయశ్రీ, ఉప్పల్ వెంకట్ రెడ్డి, జలంధర్ రెడ్డి, అలివేలు రంగారెడ్డి, పుప్పాల నరసింహులు, కస్తూరి పాండు, సంధిలా భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనూష మృతి పై విచారణ జరపాలి

## - ప్రజా సంఘాలు

**తాండూరు, మార్చి 4 నీలగిరి వార్త :**



గిరిజన బాలిక అనూష మృతి పై విచారణ జరపాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం వికారాబాద్ జిల్లా బాలల సంక్షేమ సమితి, జిల్లా బాలల పరిరక్షణ అధికారికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ భూ యజమాని అంతమొల్ల దయాకర్ రెడ్డి బలవంతంగా 14 సంవత్సరాలు నిండని అనూషతో పనిచేయించుకోవడం వల్లనే ఆమె మృతి చెందిందని అన్నారు. స్వయానా రాజకీయ నాయకుడైన ఆయన బాధితుల ఆర్థిక, సామాజిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని వారికి అతి తక్కువ వేతనం చెల్లిస్తూ పని చేయించుకున్నారని తెలిపారు. పనికి వెళుతున్న క్రమంలో ట్రాక్టర్ బోల్తా పడి గిరిజన బాలిక అనూష మృతి చెందడానికి దయాకర్ రెడ్డి పూర్తి బాధ్యుడని పేర్కొన్నారు. పోలీసులు మాత్రం దీనిని సాధారణ యాక్సిడెంట్ కేసుగా నమోదు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఆమెను బాల కార్మికురాలిగా నిర్ధారించడంలో పోలీసులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని విమర్శించారు. రాజకీయ అండదండలు ఉండడంతోనే దయాకర్ రెడ్డి పై బాలల హక్కుల చట్టం ప్రకారం కేసు నమోదు చేయడానికి పోలీసులు వెనుకాడుతున్నారని అన్నారు. అధికారులు ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టి ఆమెను బాల కార్మికురాలిగా గుర్తిస్తూ బాధ్యుడైన దయాకర్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై త్వరలోనే నవాబ్ పేట్ మండల కేంద్రంలో దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి పోరాటానికి కార్యాచరణ సిద్ధం చేయనున్నట్లు సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.గీత, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ బి.శివరాజ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుట్టకింది రవికుమార్, విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు బి.శ్రీకాంత్, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉమ, జామ దశరథ్, శ్రీనివాస్, బి.నరేందర్, ఎ.మల్లేష్, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బుధవారము వికారాబాద్ ఎన్నపల్లి ఒకటి మరియు రెండు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, హాజరు నమోదు పుస్తకాలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు.కలెక్టర్ పిల్లలతో ముచ్చటించి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సప్లిమెంటరీ పోషకాహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, పిల్లల ఆరోగ్యం , శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. మిషన్ బగిరథ పైప్ లైన్ ను పరిశీలించారు.ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని సూచించారు.జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అదే గ్రౌండ్ లో ఉన్న ప్రాథమిక పాటశాలను పరిశీలించి విద్యార్థులతో ఇంగ్లిష్ స్టోరి లను చదివించారు.ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ అధికారిణి కృష్ణ వేణి, అంగన్వాడి టిచర్ విజయలక్ష్మి , సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# గంగ్యాడ లో ఘనంగా హోలీ సంబరాలు

- గ్రామ సర్వంచ్ దోసాడ. మల్లేశం
- చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ. ఉపేందర్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పెట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని గంగ్యాడ,గ్రామాల్లో హోలీ పండుగను మండల ప్రజలు బుదవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే యువత,ఆడపడుచులు,చిన్నారులు రంగులతో ఒకరిపై ఒకరు చల్లి హర్షోల్లాసాలతో సందడి చేశారు.గ్రామ వీధులన్నీ రంగుల మయం కాగా, పండుగ సందడి నెలకొంది. కామదాహనం కార్యక్రమాన్ని రాత్రి సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.గ్రామ పెద్దలు,యువకులు పాల్గొని చెడు పై మంచి గెలుపుకు సంకేతంగా కామ దహనం చేశారు. అనంతరం ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.పండుగ సందర్భంగా సహజ రంగులు ఉపయోగించాలని, రసాయనిక రంగులను నివారించాలని గ్రామ పెద్దలు సూచించారు.మండలంలో హోలీ సంబరాలు శాంతియుత వాతావరణంలో, ఉత్సాహంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో గంగ్యాడ సర్పంచ్ దోసాడ మల్లేష్, వార్డు మెంబర్లు గ్రామస్తులు. తదితరులు పాల్గొన్నారు.,గ్రామాల్లో హోలీ పండుగను మండల ప్రజలు బుదవారం ఘనంగా జరుపుకున్నారు.




# కుత్బుల్లాపూర్ లో ఘనంగా హోలీ పండుగ వీదుల్లో చిన్నారుల కేరింత

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో ప్రజలు హోలీ పండుగను ప్రజలు బుదవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే యువత, ఆడపడుచులు, చిన్నారులు రంగులతో ఒకరిపై ఒకరు చల్లి హర్షోల్లాసాలతో సందడి చేశారు.గ్రామ వీధులన్నీ రంగుల మయం కాగా, పండుగ సందడి నెలకొంది. కామదాహనం కార్యక్రమాన్ని రాత్రి సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.గ్రామ పెద్దలు,యువకులు పాల్గొని చెడు పై మంచి గెలుపుకు సంకేతంగా కామ దహనం చేశారు. అనంతరం ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.పండుగ సందర్భంగా సహజ రంగులు ఉపయోగించాలని, రసాయనిక రంగులను నివారించాలని గ్రామ పెద్దలు సూచించారు. మండలంలో హోలీ సంబరాలు శాంతియుత వాతావరణంలో, ఉత్సాహంగా ముగిశాయి. ప్రజలు బుదవారం ఘనంగా జరుపుకున్నారు.



# అధైర్య పడవద్దు.... ఆదుకుంటాం

**- బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

బాచుపల్లి ప్రధాన రహదారిలోని కేజీఆర్ కన్వెన్షన్ వద్ద గల బాచుపల్లి ప్రధాన రహదారి పక్కన గల ఫర్నిచర్ దుకాణాలలో అర్ధరాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంతో రోడ్డున పడ్డ ఫర్నిచర్ షాప్ బాధితులను, సంఘటన స్థలాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పరామర్శించి బాధితులను ఓదార్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జీవనోపాధి కోసం చిన్న చిన్న దుకాణాలను ఏర్పాటుచేసి వ్యాపారాలు నిర్వహిస్తున్న వీరికి ఇలాంటి ఆకస్మాత్తు ప్రమాదాలు తీవ్ర ఆస్తి నష్టాన్ని కలిగించాయని, జిల్లా ఉన్నతాధికారులతో ఘటనపై చర్చించి బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టి వారిని అందుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రవికిరణ్, గాజుల సుజాత, స్థానిక నాయకులు సాంబశివరెడ్డి, శ్రీకర్ గుప్తా, ప్రదీప్, వైఎస్, కురుమూర్తి, అంజన్ కుమార్, రవీందర్ బాబు, జయరాజ్, మహిళా నాయకురాలు లలితా రెడ్డి, క్రిష్ణ మంజరి తదితరులు పాల్గొన్నారు.



# బాచుపల్లిలో జరిగిన అగ్ని ప్రమాదంను పరిశీలించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి, ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బాధితులతో మాట్లాడి వారిని పరామర్శించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ..ప్రగతి నగర్ బాచుపల్లి రోడ్డులో పల్నాడు, నరసరావు పేట, గుంటూరు నుండి 20 ఏళ్ల క్రితం బ్రతుకుదెరువు కోసం వచ్చారు. పెదవాళ్లకు అందుబాటులో ఉంటే ఫర్నిచర్ అమ్ముకుంటున్నారని అన్నారు . ఇక్కడే షాపు నడుపుతూ, నివాసం ఉంటున్నారని,కరెంటు లైన్ తెగిపడి అగ్ని ప్రమాదం జరగడంతో 20 ఏళ్లనుండి సంపాదించుకుంది సర్వం కళ్ళముందే కాలిపోయింది. ఎమ్మెల్యే వివేకానంద, కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, రచ్చ చక్రధర్, పద్మ ప్రసాద్ స్థానిక నాయకులతో కలిసి ప్రమాదాన్ని పరిశీలించాను. హృదయవిదారకంగా ఉంది.కట్టుబట్టలతో మిగిలిపోయారు. మానవతా కోణంలో స్పందించమని కోరుతున్నారు. కలెక్టర్ తో మాట్లాడి మావంతు సాయం అందిస్తాము. మళ్ళీ వ్యాపారం చేసుకోవడానికి కావలసిన శక్తి అందేలా చూస్తాం అన్నారు.హైదరాబాదులో చాలా చోట్ల కరెంటు తీగలు వేలాడబడుతున్నాయి. బిల్డింగ్ మీద నిలబడితే చేతికి అందేలా ఉన్నాయి. అనేకమంది పెద్దలు పిల్లలు ప్రమాదాలు జరిగి చనిపోతున్నారు. అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ మాటలకే పరిమితం అవుతుంది. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కూడా సరైన భద్రత ఉండడం లేదు. తక్షణమే వీటిమీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.




# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బి. ఆర్. ఎస్ పార్టీకి షాక్

**- కాంగ్రెస్ పార్టీలో చేరిన మేడ్చల్మల్కాజ్గిరి జిల్లా మత్స్య శాఖ ,కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నే రాజు**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

సీనియర్ నాయకులు, మేడ్చల్మల్కాజ్గిరి జిల్లా మత్స్య శాఖ ,కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నే రాజు గారు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల వారికీ ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ల ఆధ్వర్యంలో, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియి డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రశ్ యాదవ్ గార్ల సమక్షంలో ఆయనకు పార్టీ కండువా వేసి ఘనంగా ఆహ్వానించారు.ఈ పరిణామం కుత్బుల్లాపూర్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కే .ఎం గౌరీష్, లక్ష్మ రెడ్డి, రషీద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బట్ట పాల కృష్ణ, సిద్దనోల సంజీవరెడ్డి , మైసిగారి శ్రీనివాస్, బైరీ ప్రశాంత్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రావు, ముత్యం రెడ్డి పాల్గొన్నారు.



# శివయ్య భూములకే శఠగోపురం..?

**- ఆగ్రహంతో రగులుతున్న భక్తులు**
**- వివాదంలో రామేశ్వర ఆలయ ఆస్తి..!**
**- నూతన భవనాలకు సర్పంచ్ భూమిపూజ**
**- తహసీల్దార్, ఆర్డీఓలకు ఈఓ ఫిర్యాదు**

**నీలగిరి వార్త ప్రతినిధి**

దక్షిణ కాశీగా వెలుగొందుతున్న శ్రీ ఉత్తర రామలింగేశ్వర స్వామి దేవాలయం భూమి వివాదంలో చిక్కుకోవడం జిల్లాలో సంచలనంగా మారింది. శైవక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయానికి చెందిన భూములపై గ్రామపంచాయతీ నిర్మాణాలకు భూమిపూజ జరగడం ఉద్రిక్తతకు దారితీసింది.75 ఎకరాల ఆలయ ఆస్తిడ వివాదం ఎలా మొదలైంది?ఫరూక్ నగర్ మండల పరిధిలో ఉన్న ఈ దేవాలయానికి సర్వే నంబర్లు 29, 33, 36, 37, 38లలో కలిపి సుమారు 75 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. అయితే సర్వే నంబర్ 33కు చెందిన భూమిలోనే గ్రామ సర్పంచ్ మానస, ఇతర నాయకులు ఈ నెల 2న గ్రామపంచాయతీ భవనం, మహిళా సంఘ భవనం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.

ఈ చర్యపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “శివయ్య భూములపైనే నిర్మాణాలా?” అంటూ ఆలయ ఈఓ శివకుమార్‌ను ఆశ్రయించారు.

**ఈఓ రంగంలోకిడ నిర్మాణ పనులకు అడ్డుకట్ట**

ఫిర్యాదుల నేపథ్యంలో ఈఓ వెంటనే వివాదాస్పద స్థలానికి చేరుకుని నిర్మాణ పనులను నిలిపివేశారు. అనంతరం తహసీల్దార్ నాగయ్య, ఆర్డీఓ సరితలకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఆలయ భూములను పూర్తి స్థాయిలో సర్వే చేయించి హద్దులు ఖరారు చేయాలని అధికారులను కోరినట్లు వెల్లడించారు.
“సర్వే నంబర్ 33 దేవాదాయ శాఖకు చెందినదే. పాత రికార్డులు, పహాణీలు మా వద్ద ఉన్నాయి” అని ఈఓ స్పష్టం చేశారు.

**సర్పంచ్ వాదన వేరే**

ఇదిలా ఉండగా, గ్రామానికి చెందిన సర్వే నంబర్లు 34, 35 ప్రభుత్వ భూములేనని సర్పంచ్ వర్గం చెబుతోంది. గ్రామాభివృద్ధి దృష్ట్యా మహిళా సంఘం, పంచాయతీ కార్యాలయ భవనాలు నిర్మించాలనే ఉద్దేశంతో భూమిపూజ చేసినట్లు పేర్కొంటున్నారు.అర్చకుడి హాజరుడ మరింత చర్చనూతన భవనాల భూమిపూజ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు పాల్గొనడం గ్రామంలో మరింత చర్చనీయాంశమైంది. ఆలయ భూమి వివాదం కొనసాగుతున్న వేళ అర్చకుడి హాజరు ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**అధికారుల స్పందన?**

తహసీల్దార్ కార్యాలయం నుంచి త్వరలోనే ఫీల్డ్ సర్వే నిర్వహించనున్నట్లు సమాచారం. రెవెన్యూ రికార్డులు, ఫీల్డ్ మ్యాప్స్ ఆధారంగా భూమి యాజమాన్యంపై తుది నిర్ణయం వెలువడే అవకాశముంది. ఆర్డీఓ స్థాయిలో కూడా విచారణ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.పవిత్ర క్షేత్రంగా పేరుగాంచిన ఈ ఆలయ భూమి వివాదం ఎలా ముగుస్తుందన్నది ఇప్పుడు గ్రామ ప్రజలతో పాటు భక్తుల్లోనూ ఉత్కంఠ రేపుతోంది. “శివయ్య భూములకు న్యాయం జరగాలి” అని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.



# విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కేజీబీవీ విద్యార్థులకు సూచించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**- వికారాబాద్ కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ను కలెక్టర్ దీపక్ తివారిబుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కిచెన్, వంట గది, బియ్యం, పప్పులు, గుడ్లు కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు.మెనూ పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు.మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అని ఆరా తీశారు.ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారని, హాజరు రిజిస్టర్ల ను వెరిఫై చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు.రోజు తింటున్న ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్స్ ఏమి ఉన్నాయో ప్రశ్నించారు.రోజూ ఎంత పరిమాణంలో తీసుకోవాలి.. విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని ప్రశ్నించారు? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రశ్నలు అడిగి ఆన్సర్స్ తెలుసుకున్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు బాగా చదివి 100% ఉత్తీర్ణ త సాధించాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతి, ఇతర తరగతుల విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ కు సంబంధించి అన్ని పాఠాలు చదవాలి.. రాయాలి అని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కె జిబివి ప్రిన్సిపాల్ స్వరూప, ఎం ఇ ఓ, తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ వర్గానికి ఒక రాజ్యసభ సీటు కేటాయించాలి

**- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేశ్ యాదవ్ కి వినతి పత్రం**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణలో రాజ్యసభ సీట్లు రెండు ఖాళీ అవుతున్న తరుణంలో అత్యధిక జనాభా గల మాదిగ వర్గానికి ఒక రాజ్యసభ సీటు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది గత పార్లమెంట్ ఎలక్షన్లో ఒక్క ఎంపీ సీటు కూడా మాదిగలకు ఇవ్వలేదు అలాగే ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఒక ఎమ్మెల్సీ కూడా మాదిగ వర్గానికి కేటాయించలేదన్నారు.కావున రాజ్యసభలో మాదిగ సామాజిక వర్గానికి కాంగ్రెస్ లో ఉన్న మాదిగ సామాజిక వర్గానికి రాజ్యసభ సీటు కేటాయించాలని రాహుల్ గాంధీ ని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జాతీయ నాయకులు ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ కేశపాద రామచందర్ మాదిగ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ మహిళ నడిమిదోటి సలోమీ అధ్యక్షురాలు జిల్లా అధికార ప్రతినిధి సిల్వర్ శ్రీనివాస్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ నగేష్ మాదిగ మరియు అంజి మాదిగ సాయి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# ఫేస్‌బుక్ వేదికగా ప్రాణదాన యజ్ఞం..

**- గుంటూరు కుమార్తె నాగం రాజేశ్వరి - జీవన గాథ**
**వేలాది ప్రాణాలకు పునాది..**
**చావుబ్రతుకుల మధ్య పుట్టిన సంకల్పం...**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

గుంటూరులో జన్మించిన నాగం రాజేశ్వరి జీవితాన్ని మార్చేసింది ఒక సంఘటన. రెండో గర్భధారణ సమయంలో కేవలం 23 శాతం రక్తంతో చావుబ్రతుకుల మధ్య పోరాడిన ఆ క్షణాలు ఆమె ఆలోచనలకు కొత్త దారితీశాయి.“ప్రాణాలతో బయటపడితేడ ఇకపై రక్తం లేక ఎవరు ఇబ్బంది పడకూడదు” అనే సంకల్పం ఆమెను సామాజిక సేవ వైపు మళ్లించింది. వేలాది ప్రాణాలకు ఆధారం..ఆ రోజు చేసిన ప్రతిజ్ఞతోనే ఆమె ఈ రోజు వేలాది మందికి ప్రాణదాతగా నిలిచారు.తన ఆరోగ్యం సహకరించకపోయినాడ తాను రక్తదానం చేయలేని పరిస్థితిలోనూడ ఇతర దాతలను సమన్వయం చేసి అవసరమైన వారికి రక్తం అందేలా చేస్తూ సేవ కొనసాగిస్తున్నారు.

**ఫేస్‌బుక్ వేదికగా సేవా విస్తరణ...**

సామాజిక మాధ్యమాలను వేదికగా తీసుకుని అత్యవసర రక్తదానంఆసుపత్రి సహాయంఉద్యోగ అవకాశాలుఆర్థిక ఇబ్బందులకు మార్గదర్శనంఇలా అనేక సమస్యలకు పరిష్కారం చూపుతూ అనేక మందికి పునర్జన్మ ప్రసాదిస్తున్నారు. అవమానాలుడ అడ్డంకులుడ అయినా సేవే లక్ష్యంసేవ మార్గంలో ఎన్నో అవమానాలు, బాధలు ఎదురైనాడ తన లక్ష్యాన్ని మాత్రం విడిచిపెట్టలేదు.“సోషల్ సర్వీస్‌కు డబ్బు కంటే గుండెల్లో దమ్ము, ధైర్యం, మంచితనం అవసరం” అనే నమ్మకాన్ని కార్యరూపంలో చూపిస్తున్నారు.మంచి మనసుంటే మార్గం ఉంటుంది జీవంత ఉదాహరణ...డబ్బులు ఉన్నవారే సేవ చేయగలరు అనే మాటను అబద్ధమని రుజువు చేస్తూడమంచి మనసు ఉంటే మార్గం స్వయంగా ఏర్పడుతుందని నిరూపిస్తున్నారు నాగం రాజేశ్వరి.తెలుగు రాష్ట్రాల్లో అనేక మందికి రక్తదానం, ఉద్యోగాల విషయంలో సహాయం అందిస్తూ ఆదర్శంగా నిలిచారు.ఆడది తక్కువ కాదని నిరూపణఆడవారు ఏ విషయంలోనూ తక్కువ కాదని, ధైర్యం ఉంటే ఏ కష్టాన్నైనా జయించగలరని ఆమె జీవితం చెబుతోంది.ఎవరు ఏ కష్టంలో ఉన్నా వెంటనే స్పందించి సహాయం అందించడం ఆమె ప్రత్యేకత. తల్లితనండ త్యాగండ సేవా గుణం...




# బాణాసంచా పేలుళ్లలో మృతులకు ఆర్థిక సాయం ప్రకటించటం అభినందనీయం

-ఎ టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శీతల రోషపతి.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

దీపావళి మందుల తయారీ సమయంలో జరిగిన ప్రమాదంలో మరణించిన ప్రతి కుటుంబానికి పరిశ్రమ యాజమాన్యం నుంచి 50 లక్షల రూపాయలు చొప్పున పరిహారం ఇవ్వాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం హోలీ పండుగ సందర్భంగా కార్మికులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా శీతల రోషపతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని వేట్లపాలెం సమీపంలోని పంట పొలాల మధ్య సూర్య శ్రీ ఫైర్‌వర్క్స్ పేరుతో కొన్నేళ్లుగా దీపావళి మందులు తయారు చేస్తున్నారని,ఈ నెల 28న ,జరిగిన భారీ పేలుడు ప్రమాదంలో 23 మంది పైగా కార్మికులు మృతి చెందినట్లు ఆయన అన్నారు.ఈ ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే స్పందించి ముఖ్యమంత్రి స్వయంగా ఘటనాస్థలికి వెళ్లడం,మృతి చెందిన ప్రతి కుటుంబానికి 20 లక్షల రూపాయలు చొప్పున పరిహారం ప్రకటించడం,గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించడాన్ని రోషపతి అభినందించారు.ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా ఉండాలంటే అధికారులు పరిశ్రమల్లో కార్మికులకు అన్ని భద్రతా ఏర్పాట్లు ఉన్నాయో లేదో పరిశీలించిన తర్వాతే అనుమతులు ఇవ్వాలని ఆయన కోరారు.ప్రమాదం జరిగిన పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకుని దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.హోలీ పండుగ సందర్భంగా కార్మికులతో కలిసి రంగులు చల్లుకుంటూ ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ నెల 10వ,తేదీన ముఖ్యమంత్రి హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారని ప్రచారం జరుగుతోందని,మొదటిగా కాల్వ పక్కన, రోడ్ల పక్కన నివసిస్తున్న వారికి ఇళ్లు కేటాయించేటప్పుడు ప్రాధాన్యం ఇవ్వాలని రోషపతి కోరారు.ఈ కార్యక్రమంలో వెంకన్న, నాగరాజు, శ్రీను,రాంబాబు,రాజేష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలి

- యాతాకుల రాజన్న మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు

- కాంగ్రెస్ పార్టీ నుండి మాదిగలకు రాజ్యసభ స్థానం కేటాయించాలని డిమాండ్: ఏపూరి రాజు మాదిగ
- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ఎం ఆర్ పి ఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాతాకుల రాజన్న మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు మరియు ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నుండి మాదిగలకు ఒక రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అందుకు రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో అనేక సందర్భాల్లో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారానే అంచలంచలుగా నేను ఎదిగానని సామాజిక న్యాయమని అనేకమార్లు చెప్పారని అన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో మూడు ఎంపీ స్థానాలు ఉంటే ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించకుండా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం నుంచి అత్యధిక జనాభా శాతం కలిగిన మాదిగలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలని అందుకు పూర్తి బాధ్యత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు బాధ్యతగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎమ్మార్పీఎస్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ ఎర్ర వీరస్వామి మాదిగ, ములకలపల్లి రవి మాదిగ, లంజపల్లి శ్రీను మాదిగ, కొత్తపల్లి ఆంజనేయులు మాదిగ, దైద శ్రీను మాదిగ, ధర్మారపు శ్రీనివాస్ మాదిగ, పాతకోట్ల నాగరాజు మాదిగ మండలాల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ, బాష్పంగు వీరు మాదిగ, చెరుకుపల్లి కిరణ్ కుమార్, కొండపల్లి సూర్యప్రకాశ్ మాదిగ, మొండి కత్తి మనోజు గోపీచంద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

- చారిత్రాత్మక చరిత్ర ఉన్న దేవరకొండ ఖిల్లాలో మొట్టమొదటిసారి హోలీ సంబరాలు
- దేవరకొండ ఖిల్లా దుర్గంలో మహిళలతో హోలీ సంబరాలు నిర్వహించాలి
- దేవరకొండ ఖిల్లా చరిత్ర వైభవం తెలిసేలా హోలీ సంబరాలు
- వందలాదిగా హాజరైన మహిళలు యువత
- ఆహ్లాదమైన పార్కు అందమైన కట్టడాల మధ్య హోలీ సంబరాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబరాలను బుధవారం దేవరకొండ ఖిల్లా దుర్గం యువత మహిళలు కలిసి ఘనంగా జరుపుకున్నారు. చారిత్రాత్మక చరిత్ర ఉన్న దేవరకొండ ఖిల్లా దుర్గం లో హోలీ సంబరాలను నిర్వహించడం ద్వారా కొత్త సాంప్రదాయానికి తెర తీశామని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పున్న శైలజ వెంకటేశ్వర్లు హాజరుకాగా హోలీ సంబరాలను హోరెత్తించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి సమాజమంతా ఒకే వేదికపై జరుపుకోవాలని ఆలోచించి దేవరకొండ ఖిల్లా దుర్గంలో హోలీ సంబరాలను నిర్వహించామని తెలిపారు. భారీ ఎత్తున యువకులు మహిళలు తరలిరాగా ఒకరిపై ఒకరు రంగులు గుప్పుకొని సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి యువజన సంఘం పట్టణ పద్మశాలి మహిళా సంఘం మహిళలు యువకులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు. సంఘం కార్యదర్శి పగిడిమర్రి నాగరాజు, కోశాధికారి గాజుల వినయ్, పద్మశాలి సంఘం అధ్యక్షురాలు చేరుపల్లి జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గంజి యాదమ్మ ,కోశాధికారి సంగిశెట్టి జోత్స్న, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి డప్పుల పోటీలో ప్రథమ బహుమతి పొందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం

**నీలగిరి వార్త గరిడేపల్లి**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలల్లో భాగంగా నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి డప్పుల పోటీలో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం అద్భుతమైన డప్పుల ప్రదర్శన కనబరిచి మొదటి బహుమతిని సొంతం చేసుకున్నారు పోటీల అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్ వల్లంపట్ల విద్యాసాగర్ రావు మరియు కమిటీ సభ్యుల చేతుల మీదుగా బహుమతినీ అందుకున్నారు . ముఖ్య అతిధులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గ్రామ సర్పంచ్. పిల్లల సందీప్ గ్రామ పెద్దలు యువకులు మహిళలు పోటీలను చూడడానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు..సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందాన్ని కవులు కళాకారులూ, రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు.



# మున్సిపల్ చేర్మెన్ గా రెండవ సారి పదవి చేపట్టిన శుభ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన దంత వైద్యులు

**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి మార్చి 4**

రాజన్న సిరిసిల్ల జిల్లా దంత వైద్యుల అసోసియేషన్ వారు సిరిసిల్ల పురపాలక సంఘం అధ్యక్షురాలుగా శ్రీమతి జిందం కళ చక్రపాణి రెండోసారి మున్సిపల్ చైర్పర్సన్ పదవి చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలుపుతూ హోలీ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు .



# తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

వృత్తి ధర్మంలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడడంతో ఓ గీత కార్మికుడు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన బుధవారం సాయంత్రం దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే: గ్రామానికి చెందిన సామల ఎర్రయ్య (56) తండ్రి వెంకయ్య, కల్లు గీస్తూ జీవనం సాగిస్తుంటారు. ఎప్పటిలాగే బుధవారం సాయంత్రం కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కుతుండగా ఒక్కసారిగా కాలు జారి కిందపడిపోయారు. ఇది గమనించిన సమీపంలోని రైతులు వెంటనే అక్కడికి చేరుకొని, తీవ్రంగా గాయపడిన ఎర్రయ్యను చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నారు. బాధితుడి పరిస్థితిని చూసి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్
- శనివారం 7వ తేదీన ఇఫ్తార్ విందు లో పాల్గొననున్న కేటీఆర్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

వచ్చే శనివారం 7వ తేదీన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఇఫ్తార్ విందు కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరవ్వనున్న నేపథ్యంలో 129 - సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై ఈరోజు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నియోజకవర్గ మైనారిటీ సోదరులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని, రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈనెల 7వ తేదీన నిర్వహించనున్న ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా నాయకులు, మైనారిటీ సోదరులు సమన్వయ పరుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుష్పాల భాస్కర్, వివిధ డివిజన్లకు చెందిన మైనారిటీ సోదరులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బందులకు గురి కాకుండా

- రోడ్డు ఇరువైపులా చెట్లను ముండ్ల పొదలను తొలగించిన
- లింగంపల్లి సర్పంచ్ వడ్ల శోభా పరమేశ్వర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పెట్ మండలం**

లింగంపల్లి గ్రామంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా లింగంపల్లి పోచమ్మ గుడి నుంచి రైల్వే బ్రిడ్జి వరకు రైతు రోడ్డు ముళ్ళ పొదలతో అంబికపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నరని తెలుసుకొని ముళ్లపొదల లను తొలగించిన స్థానిక పాలకవర్గం మంచి ఆలోచనతో ముందుకు వెళుతున్న లింగంపల్లి గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, తలారి పాండురంగం గౌండ్ల గౌతమి, శంకర్ గౌడ్, రైతులు తలారి రాములు ప్రవీణ్ మహిపాల్ ఎం రవీందర్.



# అన్నదమ్ముల మధ్య ఘర్షణ

- మానవత్వానికి మారుపేరుగా నిలిచిన 14వ వార్డ్ కౌన్సిలర్ అందే మోహన్

**నీలగిరి వార్త ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ : ఫరూక్నగర్ మున్సిపాలిటీ 14వ వార్డులో అన్నదమ్ములకు ఘర్షణ తమ్ముడు అన్నను తలపై బండరాయితో కొట్టడంతో తీవ్రంగా రక్తస్రావం హాస్పటల్ కు తరలించిన కాలనీవాసులు. మానవత్వానికి మారుపేరుగా నిలిచిన 14వ వార్డ్ కౌన్సిలర్ అందే మోహన్ తన సొంత ఖర్చులతో హాస్పిటల్ తరలించి తనకు అయ్యే ఖర్చు భరించిన మానవతావాది అని కాలనీవాసులు ప్రశంసిస్తున్నారు. సయ్యద్ పాష, సయ్యద్ తౌఫిక్, మొహమ్మద్ హనీఫ్, నవాజ్, ఫెరోజ్ కాలనీవాసులు ఉన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ షాపర్ట్ రొయ్యూరు ఆధ్వర్యంలో చాక్లెట్లు పంపిణీ

- దేవరకొండ ఖిల్లా బడి వివిధ పాఠశాలలలో చాక్లెట్లు పంపిణీ

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రాథమిక స్థాయి విద్యార్థులను తల్లిదండ్రులు పాఠశాలకు క్రమం తప్పకుండా పంపించాలని, పాఠశాల విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకోసం బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ షాపర్ట్ రొయ్యూరు సురేష్ ఆధ్వర్యంలో డైరీ మిల్క్ చాక్లెట్లను అందించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఖిల్లా బజార్ లోని (ఖిల్లా ఎంపీపీఎస్ పాఠశాల ,) మరియు ఫ్రీ స్కూల్ లోని (58 )మంది చిన్నారులకు చాక్లెట్లు అందించగా, అదేవిధంగా పట్టణంలోని సంజయ్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో (95) మందికి వీటితో పాటు గొట్టిముక్కల ఎంపియుపిఎస్ తో పాటు అంగన్వాడీ కేంద్రంలో (60) మందికి ఓరియో క్యాడ్బరీ డైరీ మిల్క్ చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రులు చిన్నారులను పాఠశాలకు పంపే విషయంలో అలసత్యం చేయవద్దని సూచించారు. పాఠశాలకు పంపించిన విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిసెస్ ప్రెసిడెంట్ లయన్ సరిత కోట, డైరెక్ట్ విజయ సిరి గిరి, ఖిల్లా బడి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీతారెడ్డి, ఉపాధ్యాయినీలు సరోజ , మమత, సద్గుణ, వనం పద్మ, ఆయా భూసరాజు కోటమ్మ, మిడ్ డే మీల్స్ నిర్వాకురాలు ముసిని పార్వతమ్మ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# వాసవిక్లబ్ వాసవి వనితక్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో హోళీ వేడుకలు

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్....**

హుజూర్ నగర్ స్వర్ణవేదిక ఫంక్షన్ హాల్ లో బుదవారం వాసవిక్లబ్ వాసవీ వనితక్లబ్ లెజండ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన హోలీ సంబరాలు అంగరంగ వైభోగంగా ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆనందోత్సవాలతో జరిగిన ఈ హోలీ సంబరాలలో ముఖ్య అతిథులుగా హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ , వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ , కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గెల్లి రవి కౌన్సిలర్లు వాసవి క్లబ్ ఆర్ఎస్ ఉప్పల రామ్ నరేష్ జెడ్ సి కరాలపాటి పాపారావు గారు అధ్యక్షులు వీరవెల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు కోశాధికారి కాళంగి నరసింహారావు వాసవి వనిత క్లబ్ లెజెండ్ జెడ్ సి పోలిశెట్టి ఝాన్సీ వెంకటేశ్వర్లు అధ్యక్షురాలు పెనుగొండ రాజ్యలక్ష్మి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి వెచ్చ శ్యామల మాధవ్ కోశాధికారి ఆరేటి వెంకట లక్ష్మీ కన్నె గుండ్ల అశోక్ వర్తక సంఘం ప్రెసిడెంట్ నీరుమళ్ళ నరసింహారావు వాసవి క్లబ్ కార్యవర్గ సభ్యులు చేపూరి అనంతరాములు పెండ్యాల నాని హరీష్ నరసింహ రావు సతీష్ చిరంజీవి కిరణ్ చంద్రశేఖర్ శ్రీనివాస్ దయాకర్వాసవి వనిత క్లబ్ లెజెండ్ కార్యవర్గ సభ్యులు గీత ప్రవల్లిక స్రవంతి మౌనిక విజయలక్ష్మి కళ్యాణి మాధురి మౌనిక స్రవంతి కొత్త కళావతి గారు వీరవెల్లి పద్మావతి కాలంగి శ్రీలత రాధ శిరీష భవాని రాధ లు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ విద్యార్థి

- వైద్య ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ కు చెందిన ముప్పవరం రవి కుమారుడు తనీష్ హోలీ రోజున దేవరకొండ లోని ఉప్పు వాగు వద్ద రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలై రాగన్న గుడలోని ఏవీఎస్ హాస్పిటల్ లో వెంటిలేటర్ పై చికిత్స తీసుకుంటున్నాడు. ఈ విషయాన్ని పట్టణానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులకు తండ్రి రవి తెలియజేయడంతో వెంటనే స్పందించిన హెల్పింగ్ హ్యాండ్ అసోసియేషన్ ఆస్పత్రి వైద్య ఖర్చుల నిమిత్తం బుధవారం బృందంతో కలిసి ఆసుపత్రికి వెళ్లి 25 వేల రూపాయలు అందించారు. విద్యార్థి తనీష్ త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.




# 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

- చేసిన జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు యామ సంతోష్, శ్రీరంగం రాము ల ఆధ్వర్యంలో సూర్యాపేట నంబర్ 2 స్కూల్ నందు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న 54 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు బొమ్మిడి అశోక్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 10 వ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అందరు బాగా చదువుకోవాలని మంచి ఉత్తీర్ణత సాధించాలని ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలో ఎవరైతే ప్రథమ స్థానంలో మార్కులు సాధిస్తారో వారికి 5116 నగదు బహుమతిని అందజేస్తామని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని, చక్కగా పాఠాలు చెప్పే అధ్యాపకులు ఉన్నారని విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థులు చదువుతో అన్ని సాధించవచ్చని, అందరూ కష్టపడి చదివి, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, అలాగే మీరు రేపటి యువతగా మీ తోటి వారికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు యామ సంతోష్ మాట్లాడుతూ స్కూల్ హెడ్ మాస్టర్ విజ్ఞప్తి మేరకు పదవ తరగతి విద్యార్దులకు పరిక్ష ప్యాడ్ లను పంపిణి చేసినట్లు చెప్పారు. స్కూల్ హెడ్ మాస్టర్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు.



# ముకుందాపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహ స్థల పరిశీలన

- ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లాకన్వీనర్ ఏపూరి రాజు మాదిగ

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: మార్చి 04**

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురం గ్రామంలో మాదిగ గ్రామపెద్దలు మహిళలు, యువకులు హైవే పక్కన ఉన్నటువంటి మాదిగ కమ్యూనిటీ హాల్ స్థలంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహంతో పాటు స్థల పరిశీలన కార్యక్రమంలో,ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ పాల్గొనడం జరిగినది, అనంతరం మాట్లాడుతూ ఇట్టి స్థలంలోగతగ్రామపంచాయతీ సర్పంచ్ హయాంలోనే అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి నామకరణం చేపట్టడం జరిగిందని అలాగేముకుందాపురం గ్రామంలో ఉన్నటువంటి నిరుపేద మాదిగ కుటుంబానికి చెందినవారు గత 10 సం స్కూల్ బిల్డింగును కమ్యూనిటీ హాలుగా ఉపయోగించుకోవడం జరుగుతున్నది, కాబట్టిముకుందాపురం గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు,అన్ని వర్గాల ప్రజలతోపాటు సంబంధిత అధికారులు మహానుభావుడు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు సహకరించాలని తెలియజేశారు, ఈకార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, మాజీ ఎంపిటిసి తాళ్లపాక వెంకట్రావు, కాలనీ పెద్దలు తాళ్లపాక బిక్షం కొమ్ము నాగేశ్వరరావు,తాళ్లపాక ప్రకాష్,బొడ్డుపల్లి ఆదాం, తాళ్లపాక బాబు,మంగళపెల్లి ముత్తయ్య, బండారు నాగరాజు, మాదాసు సైదయ్య, తాళ్లపాక పుల్లయ్య, తాళ్లపాక అజయ్, మాదాసు సాయి, తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత మెగా వైద్యశిబిరాలద్వారా నిరుపేదలకుఅండగానిలవడం అభినందనీయం" స్వచ్ఛంద సంస్థల సేవలుమరువలేనివి"







-సూర్యాపేట జిల్లాగ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు
-భవిష్యత్తులో పేద ప్రజలకోసం ఇలాంటి ఉచిత వైద్యశిబిరాలుకొనసాగుతూనే ఉంటాయి"
- "గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 04**

మునగాల:మండలపరిధిలోని నర్సింహాపురం గ్రామంలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ మరియునర్సింహాపురం గ్రామపంచాయతీపాలకవర్గం ఆధ్వర్యంలో,యశోదహాస్పిటల్ మలక్ పేట్ సౌజన్యంతో,ఇలాంటి ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించటం అభినందనీయం అని వంగవేటి రామారావు, అన్నారు, పేదప్రజలకి ఆరోగ్య పరీక్షలుఉచితంగా నిర్వహించటం,తద్వారా వాడవలసిన మందులు వైద్యులు సూచించారు, విశిష్టఅతిధిగా పైడిమర్రి సత్యబాబు, డాక్టర్ రవి, పైడిమర్రి సత్యబాబు, పాల్గొన్నారు, గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజలకు గతంలో,ఇలాంటి క్యాంపు ల ద్వారా కంటి కి సంభందించిన 50 సర్జరీలు చేసాము ఈక్యాంపు ద్వారా400 మందికి ఆరోగ్యపరీక్షలు నిర్వహించి షుగర్, బి.పి.ఈ.సీ.జీ. 2డి, ఈసీహెచ్వో. థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారని తెలిపారు,అలాగే భవిష్యత్తులో, ఇలాంటిసేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే. ఉంటాయని. అన్నారు,ఈకార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్, ఓరుగంటి కిట్టు,గ్రామ ఉప సర్పంచ్ ప్రశాంత్. వార్డు సభ్యులు, మరియు గ్రామపెద్దలు ట్రస్ట్ సభ్యులు కాళంగి వెంకటేశ్వర్లు, ఆధారపు మధుసూదన్, నాగుబండి పురుషోత్తం, జీ.వి. ఉప్పలవంచు కృష్ణమూర్తి, వెంకట్, ఇమ్మడి చక్రీ,దేవాలయ ప్రధానఅర్చకులు ముడుంబై శేషాచార్యులు.యశోదహాస్పిటల్ డాక్టర్ లు.అధిక సంఖ్యలో మహిళలు,వృద్ధులు. పాల్గొన్నారు.

# మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దు దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**




దేవరకొండ పట్టణ పరిసర గ్రామాల తల్లిదండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇచ్చినట్లయితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ ఈనెల 3, న హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇద్దరు మైనర్ విద్యార్థులు ద్విచక్రవాహాన్ని నడిపి ఉప్పు వాగు వద్ద దివండర్ను ఢీ కొట్టి తీవ్ర గాయాలు కాగా కార్తికేయ(14) అనే విద్యార్థి ప్రాణాలు కోల్పోయారన్నారు. ఈ సంఘటన పట్ల దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి తీవ్రంగా పరిగణిస్తూ ద్విచక్ర వాహనాలను మైనర్లకు ఇచ్చినట్లయితే అతివేగం తొందరపాటు తో రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు . వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపర మైనటువంటి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఎంతో భవిష్యత్తు ఉన్న వారి పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ వాహనదారులు సైతం హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన సూచించారు.

# ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మజాహర్

- నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు డా. చీమ శ్రీనివాస్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 04**

మునగాల:తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు,కోదాడ పట్టణానికి చెందిన ఎండి మజాహర్ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించారు.బుధవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారు. మజాహర్ గతంలో సూర్యాపేట జిల్లాకన్వీనర్గా ఉండి,ఉద్యమకారుల సమస్యల పరిష్కారంలో చురుగ్గా పనిచేశారు.తెలంగాణఉద్యమ సమయంలో ఆయన అందించిన సేవలను గుర్తించి రాష్ట్రకమిటీలో ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు చీమ శ్రీనివాస్ తెలిపారు.



# శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానంలో వైభవంగా వసంతోత్సవం (డోలోత్సవం)





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

చరిత్రకు నిలయమైన మన వరంగల్ నగర నడిమధ్యన గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమీతుడైన శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానం యందు ఈరోజు సాయంత్రం 6 గంటలకు గోవిందరాజ స్వామి ఉత్సవమూర్తుల ఆలయ నుండి స్వామివారిని గుట్ట పైకి పల్లకి సేవలో మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో అశేష భక్తజన సమూహంతో ఊరేగింపుగా గట్టుపైకి స్వామివారిని తీసుకువెళ్లి అక్కడ స్వామివారికి వసంతోత్సవం కార్యక్రమం ఎంతో వైభవపేతంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైభవపేతంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేయటం జరిగినది

శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో గుట్టపైన స్వామివారికి వసంతోత్సవాన్ని ఎంతో కనుల పండగ భక్తజన సమూహమందు వైభవంగా నిర్వహించబడినది .ఆలయ అర్చకులు వారియోగుల లక్ష్మణస్వామి. ప్రసాద్. జగన్నాథ వెంకటేశ్వర్లు. వరయోగుల సాయి మనోజ్ స్వామి మరియు వరయోగుల వెంకటేశ్వర స్వామి. తాడూరి గోపి స్వామి. రమేష్ స్వామి. టం టం వేణుగోపాల స్వామి. దయాకర్ స్వామి. వరయోగుల నరేష్ స్వామి. లతోపాటు శ్రీ గోవిందరాజస్వామి పాలకవర్గ సభ్యులు దౌడు నాగరాజు. గూడ శారద. గుల్లపెల్లి రామకృష్ణ. యాట సత్యనారాయణ. ఆలయ సిబ్బంది శ్రీనివాస్ తో పాటు పెద్ద ఎత్తున స్థానిక మహిళలు మంగళహారతులతో స్వామివారిని దర్శించుకుని తీర్థ గోప ప్రసాదాలను స్వీకరించబడినది .తదనంతరము విచ్చేసిన భక్తులందరికీ శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి మంగళ శాసనములు కావించి తీర్థ శరగోప ప్రసాదాలను అందివ్వడం జరిగినది. స్వామివారికి వసంతోత్సవ సందర్భంగా శ్రీ గోవిందరాజ స్వామి గారికి పట్టు వస్త్రములను సమర్పించిన దాత గిరిమాజీపేట వాస్తవ్యులు ప్రముఖ న్యాయవాది గౌరవనీయులు ఓడపల్లి శ్యామ్ కృష్ణ సమర్పించడం జరిగింది.

# ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పదవీకాలం పొడిగింపు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి పదవీకాలాన్ని మరో 1 సంవత్సరం పొడిగిస్తూ విశ్వవిద్యాలయ అధికారులు గురువారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా పదవీకాల పొడిగింపు ఉత్తర్వుల కాపీని కే యూ వి సి ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రం ప్రిన్సిపాల్ అందజేశారు. కళాశాలలో అకడమిక్ ప్రమాణాల పెంపు, పరిపాలనా సమర్థత, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాల అవలులో ప్రిన్సిపాల్ నాయకత్వం విశేష ఫలితాలు సాధించిందని అధికారులు పేర్కొన్నారు.పదవీకాలం పొడిగింపుతో రాబోయే 1 సంవత్సరంలో కళాశాల అభివృద్ధి కార్యక్రమాలు మరింత బలోపేతం కానున్నాయి.



# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగిసింది

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సమయ నగర్‌లో నిర్వహించిన 7 రోజుల ప్రత్యేక శిబిరం బుధవారం ముగిసింది.ముగింపు కార్యక్రమానికి కేయూ క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మమత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో సమాజ సేవకు అలవాటు పడితే భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. గ్రామ స్థాయి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. సేవా కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ వంటి వేదికలు యువతలో కర్తవ్య భావన పెంపొందిస్తాయని చెప్పారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ శిబిరం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిశుభ్రత, ఆరోగ్య శిబిరం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో 50 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.




# అంబురాన్నంటిన హోలీ సంబురాలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పంచాయతీ వార్డు సభ్యులు రాయపూడి రోహిత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాజస్థాన్ కు చెందిన యువత అటా, పాటలతో సందడి చేశారు. రంగులు చల్లుకుంటూ కేరింతలో ఉత్సహం సదుమ వేడుకలు నిర్వహించారు. మంగాపురం, పైనంపల్లి, అజయ్ తండా, రాజేశ్వరపురం, బోదులబండ తదితర గ్రామాలలో యువత, మహిళలు, చిన్నారులు హోలీ వేడుకలు ఉత్సాభరితంగా నిర్వహించారు. యువత బైక్ విన్యాసాలు చేశారు. రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు. బచ్చలకీరి నాగరాజులు హోలీ శుభాకాంక్షలు తెలిపారు...



# రోడ్డు ప్రమాదంలో విద్యార్థి వైద్య ఖర్చులకు సహాయం అందించండి

- విద్యార్థి తండ్రి వేడుకోలు
- మీ సహాయం విద్యార్థి ప్రాణాలను కాపాడవచ్చు
- చేతనైన సహాయం చేయాలంటూ చేతులెత్తి మొక్కుతున్నతండ్రి
- ఫోన్ నెంబర్ 9951 862906


**దేవరకొండ నీలగిరి వార్త**



హృదయ విధారకమైన సంఘటన దేవరకొండ పట్టణంతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలను కంటతడి పెట్టించింది.రోడ్డు ప్రమాదంలో తన కుమారుడు తనీష్ తీవ్ర గాయాలై ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నాడని ముప్పారం రవి తెలియజేశారు. తన కొడుకును బ్రతికించడం కోసం ఆర్థిక సహాయం అందించమని చేతులెత్తి ప్రాధేయ పడుతున్నాడు. పదవ తరగతి చదువుతున్న తన కుమారుడు హోలీ పండుగ రోజు ఉప్పు వాగు వద్ద బైక్ పై వెళుతూ ప్రమాదానికి గురయ్యాడని ప్రాణాలను కాపాడడం మీ అందరి చేతుల్లో ఉందంటూ కన్నీటి పర్వంతమవుతూ తోచిన సహాయం అందించాలని వేడుకుంటున్నాడు. సహాయం చేయదలచిన వారు 9951862906 నెంబర్ కు మీ సహాయాన్ని అందించి తన కొడుకు ప్రాణాలను కాపాడాలని ప్రతి ఒక్కరిని ఆసుపత్రి నుండి వేడుకుంటున్నాడు.

# భూధాన్ బాధితులకు అన్నదానం చేసిన శ్రీ శివ గాయత్రి ఆశ్రమం

**ఖమ్మం, నీలగిరి వార్త, మార్చి 4:**



స్థానిక అంబేద్కర్ భవన్లో ఉంటున్న వెలుగుమట్ల భూదాన్ బాధిత నిర్వాసితులకు కూసుమంచి మండలం కోక్యా తండాకు చెందిన శ్రీ శివ గాయత్రి ఆశ్రమం వారు బుధవారం అన్నదానం చేశారు. శ్రీ శివ గాయత్రి ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు బలరాం గురుస్వామి ఆధ్వర్యంలో తమ ఆశ్రమం నుండి అన్నం, టమాటా రైస్ పొట్లాలను తీసుకువచ్చి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివ గాయత్రీ ఆశ్రమం సభ్యులు కొక్య స్వామి, రంగా స్వామి, కిషన్ స్వామి, జగపతి స్వామి, సైదులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ.. కే నరసింహ ఐపీఎస్

- ప్రయాణ సమయంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి.. ఎస్పి.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 04**

మునగాల:మండలపరిధిజాతీయ రహదారి 65పై ఆకుపాముల గ్రామ శివారులో జరిగిన కారు రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్, పరిశీలించారు. ప్రమాదం జరగటానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో అనేక ప్రజా అవగాహన సదస్సులు నిర్వహించి రోడ్డు ప్రమాదాల పట్ల విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వాహనదారులు నియమ నిబంధనలను పాటించకపోవడం అతివేగంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాల గురవుతున్నారని అన్నారు.ప్రమాదం సంభవించడానికి గల కారణాలను నివేదిక తయారు చేయాలని రోడ్డు సంబంధిత లోపాలు ఉంటే సంబంధిత అధికారులకు నివేదించాలని స్థానిక పోలీసు అధికారులను ఆదేశించారు. ఈసంఘటన జరగడం దురదృష్టకరమని తెలిపారు. ప్రయాణ సమయంలో వాహన అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు.సీటు బెల్టు పెట్టుకోవడం, నిదానంగా వాహనాలు నడపడం, ముందు వెనకాల ఉన్న వాహనాలను గమనిస్తుండడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.ఎస్పీ వెంట మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రామకృష్ణారెడ్డి, స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్ ఉన్నారు,



# లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో నరసింహులగూడెం గ్రామంలో

- నేడు జరిగే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- గ్రామసర్పంచ్ కుంచం ఇందిరా- నరసయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 04**

మునగాల: మండలపరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు గ్రంథాలయం దగ్గర ఉచిత కంటి వైద్య శిబిరం లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో, నిర్వహిస్తున్నామని గ్రామసర్పంచ్ కుంచం ఇందిరా-నరసయ్య, తెలిపారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ, ఉచితకంటివైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని, కోరారు. ఈకార్యక్రమం ఆర్గనైజర్ సర్పంచ్ కుంచం ఇందిరా- నరసయ్య, ఉపసర్పంచ్ మొగిలిచర్ల సీతారాములు, గ్రామపంచాయతీపాలకవర్గం, తెలియజేశారు.






Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**- బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఎగదండి బాబు, నరసవ్వ (బుజ్జవ్వ)లు ఇరువురు భార్యభర్తలు ఇటీవల అనారోగ్యంతో ఇద్దరు భార్యాభర్తలు మరణించగా వారి పిల్లలైనా మమత, స్వప్న, శ్వేత, సిందుజలను బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. తనవంతు సహాయంగా ఆర్థిక సాయం అందించారు. అలాగే వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట సర్పంచులు నాగరాజు, స్వామి, అరవింద్ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, రామ్మోహనరావు, భూమారెడ్డి, కాశవేని మహేష్, వంగల శ్రీనివాస్, కాశవేని మహేష్, బాబు, సుమన్, రవి, శ్రీనివాస్, అన్వేష్, రంజిత్, పర్శరాములు, గణేష్, నాగరాజు, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.





## వేములవాడ పట్టణంలోని సిద్ధార్థ లాడ్జిలో యువకుడి హత్య

**- రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని అడవి పదిర గ్రామానికి చెందిన వ్యక్తి గా గుర్తింపు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

– యువకుడి గదిలోకి వెళ్లిన 20 ఏళ్ల యువతి, వృద్ధుడు– యువతి వృద్దుడు కంగారుగా గదిలో నుంచి బయటకు వెళ్లడంతో గదిలోకి వెళ్లి చూసిన లాడ్జి నిర్వాహకురాలు – యువకుడు మృతి చెంది ఉండడంతో పోలీసులకు సమాచారం – సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్న పోలీసులువేములవాడ పట్టణంలోని సిద్దార్థ లాడ్జిలో యువకుడి హత్య రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని అడవి పదిర గ్రామానికి చెందిన వ్యక్తి గా గుర్తింపు – యువకుడి గదిలోకి వెళ్లిన 20 ఏళ్ల యువతి, వృద్దుడు– యువతి వృద్దుడు కంగారుగా గదిలో నుంచి బయటకు వెళ్లడంతో గదిలోకి వెళ్లి చూసిన లాడ్జి నిర్వాహకురాలు – యువకుడు మృతి చెంది ఉండడంతో పోలీసులకు సమాచారం – సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్న పోలీసులురాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామానికి చెందిన భూక్యమోహన్ (26) గా గుర్తించిన పోలీసులు అద్దె గదిని తీసుకొని అచేతన స్థితిలో పడి ఉండడాన్ని చూసి లాడ్జి నిర్వాహకులు సమాచారం ఇచ్చారని తెలిపిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించిన పట్టణ సిఐ వీరప్రసాద్ బంధువులకు సమాచారం ఇచ్చామని మరింత సమాచారం వారు వచ్చాక వెల్లడిస్తామని తెలిపిన సీఐ వీరప్రసాద్ ఇచట పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామానికి చెందిన భూక్యమోహన్ (26) గా గుర్తించిన పోలీసులు అద్దె గదిని తీసుకొని అచేతన స్థితిలో పడి ఉండడాన్ని చూసి లాడ్జి నిర్వాహకులు సమాచారం ఇచ్చారని తెలిపిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించిన పట్టణ సిఐ వీరప్రసాద్ బంధువులకు సమాచారం ఇచ్చామని మరింత సమాచారం వారు వచ్చాక వెల్లడిస్తామని తెలిపిన సీఐ వీరప్రసాద్ ఇచట పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.





# పన్ను చెల్లింపులో ఏలాంటి రిబెట్ అవకాశం లేదు

**- హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్.**

**- ప్రజలు ఆస్తి నల్లా పన్ను లు చెల్లించి కార్పొరేషన్ కు సహకరించండి.....**

**- బల్దియా కు చెందిన రెవెన్యూ అధికారులతో పన్ను వసూళ్లపై సమీక్ష**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆస్తి పన్ను నీటి పన్ను చెల్లింపులపై ఎలాంటి రిబెట్ లేదా వడ్డీ మాఫీ అవకాశం లేదని నగర ప్రజలు గమనించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్/బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కోరారు. కార్పొరేషన్కు బకాయిగా ఉన్న ఆస్తి, నీటి పన్నులను తక్షణమే చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.బుధవారం హన్మకొండ జిల్లా సమీకృత కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బల్దియా రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో పన్ను వసూళ్ల పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్/కమిషనర్ మాట్లాడుతూ, గతంలో జీహెచ్ఎంసీ మాదిరిగా పన్ను చెల్లింపులపై రిబెట్ అవకాశం ఉంటుందని కొందరు అపోహ పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అయితే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్లో జీహెచ్ఎంసీ అమలు చేసే చట్టాలు, జీడబ్ల్యూఎంసీ అమలు చేసే చట్టాలు వేర్వేరుగా ఉంటాయని స్పష్టం చేశారు. అందువల్ల ఎలాంటి రిబెట్ లేదా వడ్డీ మాఫీ ఉండదని మరోసారి స్పష్టం చేశారు.నగరానికి సంపూర్ణంగా 15వ ఆర్థిక సంఘం నిధులు అందాలంటే ప్రభుత్వం నిర్దేశించిన పన్ను లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని అన్నారు. గతంలో పన్ను లక్ష్యాలను చేరుకోకపోవడం వల్ల కొన్ని మున్సిపాలిటీలకు నిధులు కోల్పోయిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేశారు.బల్దియా పరిధిలో ప్రస్తుతం సుమారు రూ.34 కోట్ల పన్ను బకాయిలు



వసూలు చేయాల్సి ఉందని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపుకు కేవలం 30 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున, పూర్తి స్థాయిలో పన్ను వసూళు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన వాహనాలు, హోం గార్డుల సహకారం అందించబడుతుందని, అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించి వందశాతం వసూళ్లకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పన్ను బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత ఉన్నతాధికారులతో సమన్వయం చేసి చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆస్తి పన్నులతో పాటు నీటి (నల్లా) పన్నుల వసూళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, బిర్రు శ్రీనివాస్, సమ్మయ్య, పన్నుల అధికారి రామకృష్ణ, రెవెన్యూ అధికారులు శ్రీనివాస్, షహజాది బేగం, బాకం సంతోష్, ఐటి మేనేజర్ రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సముద్రాల పరమేశ్వర్ సోదరుడు సముద్రాల బాబు కుటుంబాన్ని పరామర్శించిన

**- డాక్టర్ వన్నాల వెంకటరమణ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ సోదరుడు సముద్రాల చేరాలు మూడు రోజుల క్రితం మరణించగా అందుబాటులో లేనందున, బుధవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణతోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ , బన్న ప్రభాకర్ , కాశీబుగ్గ మండల ప్రధాన కార్యదర్శి శ్రీ బొడ్డు రాకేష్ , సీనియర్ నాయకులు శ్రీ చింతం రాజు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేత

**విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి**

**సోషల్ వర్కర్ లతీఫ్**

**వైరా, నీలగిరి వార్త మార్చి 4:**

మండల పరిధిలోని సిరిపురం కేజీ గ్రామ జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోషల్ వర్కర్ లతీఫ్ విద్యార్థులకు అవసరమైన పరీక్షల సామాగ్రిని సమకూర్చారు. గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్, జంగా పుష్పావతి, ముఖ్యఅతిథిగా పాల్గొని 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేసినారు. వీరితో పాటు తల్లాడ మండలం , పాతపినపాక జడ్పీ ఎస్-ఎస్ 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకుడు లతీఫ్ మాట్లాడుతూ మార్చి 14 నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న ప్రతి విద్యార్థి భయపడకుండా పట్టుదలతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. పాఠశాలకి మన గ్రామానికి మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తూ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిరిపురం గ్రామపంచాయతీ సర్పంచ్, శెట్టిపల్లి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ జంగా పుష్పవతి, షేక్ కతీజాబి, నూర్జహాన్, అమ్మ కమిటీ చైర్మన్ ఇనపనూరి కృష్ణవేణి, గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయురాలు , సూర్య కుమారి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## సిరికొండ అంగన్వాడీ కేంద్రంలో ఈసీసిఇ డే

**-ఐసిడిఎస్ సీడీపీఓ సుప్రవైజర్ అదేశాల మేరకు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం సిరికొండ అంగన్వాడీ కేంద్రంలో ఈసీసిఇ డే నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కేంద్రంలో కు వచ్చే ప్రీ స్కూల్ పిల్ల ప్రీ స్కూల్ విద్య గురించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం లో సర్పంచ్ ముదాం రవి ఏఎన్ యం మంజుల ఎంఎల్ హెచ్పి మమత ఆశ రత్న అంగన్వాడీ టీచర్లు ప్రతిభ, సునంద సోమలత సువర్ణ గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు ఆయలు పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## పెవిలియన్ గ్రౌండ్లో ఘనంగా రంగోత్సవ్ హోలీ మేళ!

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 4:**

నగరంలోని స్థానిక పేవిలియన్ గ్రౌండ్లో టి ఆర్ ఆర్ ఆర్తో ఆక్సిడెంట్ కేర్ తోపాటు పలు సంస్థల సౌజన్యంతో ఖమ్మం రంగోత్సవ్ హోలీ మేళా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది యువతి యువకులు ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షగా నిలిచిన జబర్దస్త్ టీం తో ఉత్సవ సంబరాలను ఆటపాటలతో తీరొక్క రంగులతో రంగుల మయమై ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఉర్రూతలూగించారు. ఈ రంగోత్సవ్ హోలీ మేళాలో ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి వారు సైతం యువతకేరింతల నడుమ తాను సైతం నృత్యాలు చేస్తూ హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. జబర్దస్త్ ఫ్రేమ్ తమ డాన్సులతో పాటలతో అలరించారు ఈ వీట్లో యువతీ యువకులకు ఖమ్మం నగర ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తోట లక్ష్మణ్, తోట రమేష్ , కోటయ్య, కిషన్ నాయక్ , మహేష్ రవీందర్, వీరేందర్, మోటే కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

**- హోలీ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ రంగుల సంబరాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ వేడుకలు స్నేహభావం, ఐక్యతను ప్రతిబింబించాయి.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ఐక్యత, ప్రేమ, సోదరభావానికి ప్రతీక అని అన్నారు. సమాజంలో వర్గ, మత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.









# పేద ప్రజల పక్షాన పోరాడిన నాయకుడు

## - కామ్రేడ్ బొజ్జ భూమా గౌడ్

**కోటగిరి, మార్చి 3,**
**నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ బొజ్జ భూమా గౌడ్ గారి 5 వర్ధంతి బుధవారం నిర్వహించడంపేద ప్రజల పక్షాన పోరాడిన నాయకుడు కామ్రేడ్ బొజ్జ భూమా గౌడ్ ఈరోజు కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ బొజ్జ భూమా గౌడ్ గారి 5 వర్ధంతి నిర్వహించడం జరిగింది అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి జోహార్లు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి ఏ విట్టల్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం కల్లుగీత కార్మికుల కోసం నిరంతరం పోరాడిన మహానీయుడు కామ్రేడ్ బొజ్జ భూమా గౌడ్ వర్ని మండలం ముశ్రా గ్రామస్తులైన భూమా గౌడ్ చుట్టుపక్కల గ్రామాలలో పేదలకు భూముల కోసం ఇళ్లస్థలాల కోసం నిరంతరం కృషి చేశారు చింతకుంట కోవూరు తిమ్మాపూర్ మూస్రా గ్రామాలలో నిరుపేదలకు సాగు భూములు ఇళ్ల పట్టాలు ఇప్పిచ్చిన మహా నాయకుడని అన్నారు వర్ని మండల సిపిఐ కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర గీతా పనివార సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగారు కల్లుగీత కార్మికుల కుటుంబాలకు టి ఎఫ్ టి లైసెన్సులు కోసం గీత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడిన మహానీయుడు భూమా గౌడ్ గారు ఆయన ఆసన సాధనకై కార్యకర్తలు పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్లగంగాధర్ రాజు గుడాల రాములు గణేష్ సాకలి రాజు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు జరిగింది. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి జోహార్లు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి ఏ విట్టల్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం కల్లుగీత కార్మికుల కోసం నిరంతరం పోరాడిన



మహానీయుడు కామ్రేడ్ బొజ్జ భూమా గౌడ్ వర్ని మండలం ముశ్రా గ్రామస్తులైన భూమా గౌడ్ చుట్టుపక్కల గ్రామాలలో పేదలకు భూముల కోసం ఇళ్లస్థలాల కోసం నిరంతరం కృషి చేశారు చింతకుంట కోవూరు తిమ్మాపూర్ మూస్రా గ్రామాలలో నిరుపేదలకు సాగు భూములు ఇళ్ల పట్టాలు ఇప్పిచ్చిన మహా నాయకుడని అన్నారు వర్ని మండల సిపిఐ కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర గీతా పనివార సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగారు కల్లుగీత కార్మికుల కుటుంబాలకు టి ఎఫ్ టి లైసెన్సులు కోసం గీత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడిన మహానీయుడు భూమా గౌడ్ గారు ఆయన ఆసన సాధనకై కార్యకర్తలు పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్లగంగాధర్, రాజు, గుడాల రాములు, గణేష్, సాకలి రాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బండపల్లిలో విగ్రహావిష్కరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ తండ్రి రాజయ్య విగ్రహాన్ని వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం ఆవిష్కరించారు నవీన్ తన తండ్రి విగ్రహాన్ని వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ఆవిష్కరించారు రాజయ్య కాంగ్రెస్ పార్టీలో క్రియా శీలకంగా పని చేయడంతో ఈ విగ్రహాన్ని నెలకొల్పుగా ఎమ్మెల్యే ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, గ్రామ సర్పంచి కటకం మల్లేష్ మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ సర్పంచులు మోకనపల్లి దేవరాజు నాయకులు పొద్దుపొడుపు లింగారెడ్డి,ముస్కు ముకుంద రెడ్డి, కట్కూరి చంద్రయ్య, మూస్కు పద్మ మల్లారెడ్డి, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.





# కళాతపస్వి యెల్ల పోశెట్టికి ఆత్మీయ సత్కారం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్ కరీంనగర్ నందు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం కృతజ్ఞత సదస్సు ముగింపు సమావేశంనకు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎక్కేటి సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డా" చీమ శ్రీనివాసరావు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ పి జ్యోతి రెడ్డి కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి టీయుఎఫ్ ఛానల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెంగళ భాస్కర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ రాష్ట్ర ఆర్గనైజర్ బింగి రాజు ఉత్తర తెలంగాణ మహిళ విభాగం కన్వీనర్ అయిన ప్రసన్న మహిళ నాయకురాలు రాష్ట్ర నాయకులు కొండ స్వామి గుండు దయాకర్ జగన్ యాదవ్ భూపాల్ తిరుమలరెడ్డి నాగజ్యోతి రోజా నేత ఆడెపు శివకుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీఎస్ ఆనంద్ జిల్లా నాయకులు బిసి సత్యనారాయణ రామారావు కరీంనగర్ టౌన్ అధ్యక్షులు గోశెటి రమేష్ వివిధ జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి చేస్తున్న కళా సేవలు అలాగే కళాకారులను అందరినీ ఒక కళాబృందంగా ఏర్పాటు చేసిన ఘనత యెల్ల పోశెట్టిదేనని అన్నారు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు చేతుల మీదుగా యెల్ల పోశెట్టిని ఘనంగా ఆత్మీయ సత్కారించడమైనది అనంతరం ఫోరం రాష్ట్ర నాయకులు ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్లు వివిధ జిల్లాల అధ్యక్షులు వివిధ నియోజకవర్గాల బాధ్యులు వివిధ మండలాల బాధ్యులు మహిళ కళాకారుని మనులు కళాకారుల ందరూ కలిసి యెల్ల పోశెట్టిని ఘనంగా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియ చేసినారు అనంతరం యెల్ల పోశెట్టి మాట్లాడుతూ మీ అందరికీ పేరుపేరునా నా యొక్క ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నేను పిలవగానే వీచేసినటువంటి వెన్నమల్ల వెంకటేష్ నంది అవార్డు గ్రహీత కళాబృందం చే ముందుగా అమరుడైన శ్రీకాంతచారి పాటతో తో మొదలు చేసి వివిధ పాటలతో ఉద్యమ







గీతాలతో గీత భవన్ ప్రాంగణాన్ని అలరింప చేశారు ఉద్యమకారులు కళాకారులకి చప్పట్లతో సంతోషభావాన్ని విప్పి చెప్పారు ఈ కార్యక్రమంలో బొడ్డు రాములు బుజ్జ కనకయ్య వారాల దేవయ్య వెన్నమల్ల వెంకటేష్ నాగుల సుధాకర్ రెంటాల సునీత రమా లత మరియు తదితరులు కళాకారులు పాల్గొన్నారు.

# మార్కండేయ నగర్ అంగన్వాడి స్కూల్లో అన్న ప్రసన్న కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ముఖ్య అతిథులుగా 25వ వార్డు కౌన్సిలర్ కోక్కుల బాలకృష్ణ ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ అంగన్వాడి స్కూల్లో అన్న ప్రసన్న కార్యక్రమం జరిగింది ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆద్వర్యంలో ముఖ్య అతిథిగా 25 వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ (రాజు) పాల్గొని ముగ్గురు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు అంగన్వాడి కేంద్రాలలో పోషణ సంబంధించిన పదార్థాలు చిన్న పిల్లల నుండే అంగన్వాడి కేంద్రం నుండి ఇస్తామని సిడిపిఓ సౌందర్య తెలిపారు ఇచ్చట సూపర్వైజర్ అంజమ్మ మరియు ఇందులో పాల్గొన్న వాళ్ళ తల్లులు పిల్లలు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు పోషణ్ అభియాన్ రాజకుమార్ అంగన్వాడి టీచర్ కే జ్యోతి మరియు ఆయా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.







# దొంగ ఓట్లతోనే గెలిచారు. 38వ వార్డు అభ్యర్థి రంగ మాధవి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

కామారెడ్డి మున్సిపాలిటీలో ప్రస్తుత ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి దొంగ ఓట్లతో గెలిచారని 38వార్డు ప్రత్యర్థి అభ్యర్థి రంగ మాధవి ఆరోపించారు.కామారెడ్డి మున్సిపాలిటీ లోని 38వ వార్డులో దొంగ ఓట్లతోనే ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థి, ప్రస్తుతం మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి గెలిచారని ప్రత్యర్థి అభ్యర్థి రంగ మాధవి ఆరోపించారు. ఈ మేరకు తన నివాసంలో ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్య నాయకుడి సోదరుడే కారణం..కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ కేటాయించిందని, స్వతంత్ర అభ్యర్థిగా ఇప్ప ఉమారాణి పోటీ చేశారన్నారు. అయితే తమ పార్టీ ముఖ్య నాయకుడి సోదరుడు అందరికి ఫోన్‌చేసి పార్టీ టికెట్ ఇచ్చినా స్వతంత్ర అభ్యర్థే మన అభ్యర్థి అని వారికే ఓటు చేయాలని చెప్పారని ఆరోపించారు. ఛైర్మన్ ఉమారాణి స్వగ్రామం రాజంపేట అని, ఆ గ్రామం నుంచి కొంతమందికి 38వ వార్డులో ఓటు హక్కు కల్పించారన్నారు. రాజంపేట ఉప సర్పంచ్‌గా ఉన్న మీర్ ఇమ్రాన్‌తో పాటు ఆ గ్రామానికి చెందిన 15 మంది, జంగంపల్లి గ్రామంలో హిందీ పండిత్‌గా పనిచేస్తున్న అబ్దుల్ గఫూర్ దొంగ ఓట్లు వేశారని ఆరోపించారు. అలాగే 40, 37, 39 ఇతర వార్డుల నుంచి 38వ వార్డులో ఓటు వేశారన్నారు.తమ వార్డులో 5-8-11 నుంచి 5-8-18 నంబరు గల ఇళ్లపై 50 దొంగ ఓట్లు ఉన్నాయని, హిందువుల ఇళ్లపై ముస్లింల ఓట్లు చేర్చారని రంగ మాధవి అన్నారు. ఈ విషయమై జనవరి 8న మున్సిపల్ అధికారులకు, ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. 250 డబుల్ ఓట్లు, 66 ఇతర వార్డుల ఓట్లు, 45 కమర్షియల్ షట్లర్లు, భవనాలపై ఉన్నాయన్నారు. కేటీఆర్ వద్ద పర్సనల్ పీఏగా ఉన్న మాణిక్య మహేష్ ఛైర్మన్ ఇప్ప ఉమారాణి కజిన్ బ్రదర్ అని, దొంగ ఓట్ల వెనక ఆయన హస్తం ఉందని ఆరోపించారు. దొంగ ఓట్లను పోలింగ్ రోజు తమ ఏజెంట్లు గుర్తించి అడ్డుకున్నారని, ఓటర్



ఐడీతో రావడంతో ఓటరు అతనే కదా అని అధికారులు పట్టించుకోలేదన్నారు.

**భార్యాభర్తల కంటతడి..**

పార్టీ నుంచి టికెట్ ఇచ్చినా గ్రూప్ తగాదాలతో తాము అన్యాయానికి గురయ్యామని భార్యాభర్తలు కంటతడి పెట్టుకున్నారు. తమకు ఓట్లేసి సహకరించిన వారికి ఫోన్ చేసి అంతు చూస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దొంగ ఓట్లతో గెలిచిన ఇప్ప ఉమారాణి ఎన్నికను సవాల్ చేస్తూ రీపోలింగ్ చేయాలని కోర్టును ఆశ్రయించామన్నారు. కౌన్సిలర్‌గా ఇప్ప ఉమారాణి ఎన్నికను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అధిక శబ్దం చేస్తున్న సైలెన్సర్ పై పోలీసుల ఉక్కుపాదం

## - 150 సైలెన్సర్లను రోడ్డు రోలర్ తో తొక్కించిన పోలీస్ శాఖ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొన్ని బైకులకు విపరీతమైన శబ్దం చేసే సైలెన్సర్ బిగిస్తూ యువత రోడ్లపైచెక్కర్లు కొడుతున్న సందర్భంలో కామారెడ్డి పోలీసులు అలాంటి వాహనాలకు ఫైన్ లు వేస్తూ దాదాపు 150 సైలెన్సర్లను తొక్కించడం జరిగింది ఇందులో భాగంగానే నిజాంసాగర్ చౌరస్తాలో సైలెన్సర్లను రోడ్డు రోలర్లతో తొక్కిపీయడం జరిగింది. ఏ ఎస్ పి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ సీఐ నరహరి పర్యవేక్షణలో. ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొనగా ఈ కార్యక్రమం జరిగింది. పట్టణ సిఐ నరహరి మాట్లాడుతూ అధిక శబ్దంతో వాహనాలకు సైలెన్సర్ ఉంటే కచ్చితంగా చర్య తీసుకుంటామని ఇందులో భాగంగానే 150 సైలెన్సర్లను రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయడం జరిగిందని తెలియజేశారు.



# కేజీబీవీ విద్యార్థులతో భోజనం చేసిన కలెక్టర్ గరిమ అగ్రవాల్

## - బోయినపల్లి కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

**నీలగిరి వార్త వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో బోయినపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ను కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, వంట గది, బియ్యం, పప్పులు, గుడ్లు ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయం కావడంతో మెనూ పరిశీలించి.. కలెక్టర్ ప్లేట్ తీసుకొని భోజనం తీసుకుని విద్యార్థులతో కలిసి కింద కూర్చొని తిన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అని ఆరా తీశారు. ఈ రోజు తింటున్న ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్స్ ఏమి ఉన్నాయో ప్రశ్నించారు. రోజూ ఎంత పరిమాణంలో తీసుకోవాలి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని ప్రశ్నించారు? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం విద్యాలయం పై అంతస్తులో నిర్మిస్తున్న గదులు, టాయిలెట్లు ఇతర పనులపై ఉపాధ్యాయుల నుంచి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు పదో తరగతి ఇతర తరగతుల విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ కు సంబంధించి అన్ని పాఠాలు చదవాలి రాయాలి అని సూచించారు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఉద్యోగం లేదా వృత్తిలో స్థిరపడిన తర్వాత మిగతా విషయాలు ఆలోచించాలని దిశానిర్దేశం చేశారు.

# విద్యార్థులకు ప్రత్యక్ష పని అనుభవం అవసరం - ప్రిన్సిపాల్ రామారావు

**హుజూర్ నగర్: నీలగిరి వార్త**

డిగ్రీ విద్యార్థులకు పారిశ్రామిక పర్యటన ప్రత్యక్ష పని అనుభవాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తుందని హుజూర్ నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రామారావు గారు అన్నారు . బుధవారం హుజూర్ నగర్ డిగ్రీ కాలేజీ ఆర్థిక శాస్త్ర విద్యార్థులకు మార్కెట్ కమిటీ , గోదాము లు నిర్వహణ పై అవగాహన కల్పించారు . పట్టణంలోని మార్కెట్ కమిటీ లో రైతులనుంచి ధాన్యం కొనుగోళ్ళు , గోదాముల నిర్వహణ ,రైతు బంధు పథకం గురించి వివరించారు . మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ విద్యార్థులతో మాట్లాడుతూ పారిశ్రామిక పర్యటన లు తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను వాస్తవంగా స్థానిక పరిస్థితులు మరియు నిర్వహణ పద్ధతులతో పోల్చి చూసుకోవడానికి సహాయపడుతుందన్నారు , తద్వారా విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందటానికి,భవిష్యత్ లో హాజరయ్యే పోటీ పరీక్షలకు మంచి మార్కులు సాధించడానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు . ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లు కోతి సంపత్ రెడ్డి, సులువ చంద్ర శేఖర్, దగ్గుపాటి బాబు రావు , మార్కెట్ కమిటీ సెక్రటరీ ఆర్ సంతోష్ కుమార్, గ్రేడ్ టు సెక్రటరీ ఎం ఏ ఘని , సూపర్ వైజర్ నవీన్ కుమార్ కార్యాలయ సిబ్బంది , కళాశాల సిబ్బంది క్రాంతి కుమార్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పాఠశాలలు, వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు ఎస్పీ, డీఎఫ్ఓ, ఏసీ (ఎల్బీ), సబ్ కలెక్టర్, ఏసీ రెవెన్యూ (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా), డీపీఓ, డీఆర్డీఓ, సీఈఓ జెడ్పీ, డీఎంహెచ్ఓ, డబ్ల్యుఓ, డీఈఓ, ఎస్ఈ ఎన్పీడీసీఎల్, ఎంసీ కామారెడ్డి, డీఏఓ, డిహెచ్ఎస్ఓ, పీడీ హౌసింగ్, సీపీఓ, ఈఈ పీఆర్, ఆర్డీఓ, డీవైఎస్ఓ, అదనపు డీఆర్డీఓ (సెర్ప్), బాన్సువాడ, బిచ్కుండా, ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్లు (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా), పీడీ మేప్మా, సూపరింటెండెంట్ జి, ఈడీఎం, హెచ్‌హెచ్‌పి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద ఐదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌ను శాఖల వారీగా 10 థీమ్‌లతో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రణాళిక శాఖ ఈ కార్యక్రమానికి నోడల్ శాఖగా వ్యవహరిస్తుందని తెలిపారు.

**దశల వారీ కార్యక్రమాలు:**

ఏప్రిల్ 2 గ్రామ స్థాయి గ్రామసభలు
ఏప్రిల్ 16 మండల స్థాయి కార్యక్రమం
మే 2 నియోజకవర్గ స్థాయి కార్యక్రమం
మే 22 జిల్లా స్థాయి కార్యక్రమం
జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా రాష్ట్ర స్థాయి కార్యక్రమం
మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 99 రోజుల కాలంలో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**థీమ్‌ల వారీగా కార్యక్రమాలు:**

మార్చి 615: పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్‌పై ప్రత్యేక డ్రైవ్. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడిపొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ఏప్రిల్ 611: ఆరోగ్యం ఆరోగ్య శిబిరాలు, గర్భిణీలు, చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు.
ఏప్రిల్ 1318: "అరైవ్‌అలైవ్" కార్యక్రమం కింద రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల అమలు, హెల్మెట్‌సీట్‌బెల్ట్ తనిఖీలు. ఏప్రిల్ 2025: సంక్షేమం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ పథకాల అమలు సమీక్ష. ఏప్రిల్ 27మే 2: పిల్లల భద్రత డ్రగ్స్‌కు అడ్డుకట్టపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు.
మే 49: రైతు సంక్షేమం వ్యవసాయం, సాగునీరు, ఎరువులువిత్తనాల సరఫరా, నిరంతర విద్యుత్ అందుబాటు.
మే 1116: విద్య పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, హాజరు, బోధన నాణ్యతపై సమీక్ష.
మే 1823: యువత, క్రీడలు క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు.
మే 2530: మహిళలు స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగం.
జూన్ 112: పర్యావరణం వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు.
పరిశుభ్రత కార్యక్రమాలను మార్చి 6 నుంచి 16 వరకు విస్తృతంగా నిర్వహించాలని, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట చెత్త నిర్మూలన, తడిపొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీల్లో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
మహిళా సంఘాల రుణాల పంపిణీ, వసూళ్ల లక్ష్యాలను పూర్తి చేయాలని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.
మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలు, వసతి గృహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని స్పష్టం చేశారు.
99 రోజుల ప్రజాపాలన లో భాగం గా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ప్రణాళిక:
1). ఉద్యాన శాఖ ద్వారాలి ఆయిల్ పామ్ సాగు సబ్సిడీ మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుంది. ఆయిల్ పామ్ వేసుకున్న రైతుల వ్యవసాయ క్షేత్ర ల లో డిమాంద్రేషన్స్ నిర్వహించడం జరుగుతుందిలి .
2. పండ్ల తోటలు & కూరగాయల సాగు చేసే రైతులకి వీ×ణ౨ పథకం కింద ప్రభుత్వం ద్వారా అందిస్తున సబ్సిడీ ల మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుంది.
3. వేసవి కాలం లో కూరగాయల సాగు ని పెంచడానికి రైతులకి కూరగాయల మినీ కిట్స్ నీ అందించి రైతులకి అవగాహన కల్పించడం జరుగుతుంది.
4. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున సబ్సిడీ ల గురించి తెలియచేసి, డ్రిప్ వాడకం దానివల్ల దిగుబడి ఎలా పెరుగుతుంది అని తెలియచేయడం జరుగుతుంది.
5. పట్టు పరిశ్రమ శాఖ ద్వార అందిస్తున సబ్సిడీ గురించి రైతులకి అవగాహన కల్పించడం జరుగుతుంది.
ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాలపై శాఖల వారీగా సమగ్ర రోజువారీ ప్రగతి నివేదికలు సమర్పించాలని, అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.




# మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించే ప్రజా పాలన

## - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 04**

యాదాద్రి భువనగిరి జిల్లా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లడుతూ 99 రోజులకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి అన్నారు.ఇందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు పూర్తి నివేదికలు తయారు చేయాలన్నారు.శానిటేషన్, పెండింగ్ ఫైల్స్,రెవిన్యూ శాఖ లో పెండింగ్ ఫైల్స్, హెల్త్, హౌసింగ్,ఎడ్యుకేషన్, అంగన్వాడీ,అగ్రికల్చర్, హాస్టల్,ధాన్యం కొనుగోలు, వంటి వివిధ శాఖల అధికారులు విధి విధానాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి జయ,ఆర్డీవోలు కృష్ణారెడ్డి,శేఖర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి జిల్లా ఎస్పీ కి వినతి పత్రం

## - సిరిసిల్లా, వేములవాడ పట్టణాలకు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

## - మ్యాకల పర్శరాములు

## - జిల్లా అధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


రాజన్న సిరిసిల్లా జిల్లాలో సిరిసిల్లా, వేములవాడ పట్టణాలకు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి జిల్లా ఎస్పీ కి వినతి పత్రం ఇచ్చిన మ్యాకల పర్శరాములు జిల్లా అధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం.రాజన్న సిరిసిల్లా జిల్లా కేంద్రం అయిన సిరిసిల్లా మరియు పుణ్యక్షేత్రం అయిన వేములవాడ పట్టణాలలో రోజురోజుకు వాహన రాకపోకలు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల సురక్షిత ప్రయాణం కోసం ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ని కోరుతూ వినతి పత్రం సమర్పించినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు తెలిపారు ప్రస్తుతం సిరిసిల్లా మరియు వేములవాడ పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాల వద్ద వాహనాల రద్దీ అధికమవుతోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పుణ్యక్షేత్రం అయిన వేములవాడలో పండుగలు, ప్రత్యేక దినాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక విభాగం అవసరం ఉందని వివరించారు. అందువల్ల ప్రజల భద్రత, ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం సిరిసిల్లా మరియు వేములవాడ పట్టణాలలో ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని జిల్లా పోలీస్ శాఖను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు నాగారం కొమురవ్వ పాల్గొని, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు రోడ్లపై సురక్షితంగా ప్రయాణించేందుకు ఈ నిర్ణయం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజల ప్రయోజ నార్థం వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.



# ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, వివిధ లైసెన్స్ ఫీజులు మరియు ప్రకటనల ఫీజులు సకాలంలోచెల్లించి మున్సిపల్ కు సహకరించగలరు

**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి మార్చి 4**

సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని గృహ యజమానులు మరియు వాణిజ్య గృహ యజమానులకు తెలియజేయునది ఏమనగా, ఆస్తి పన్ను (ప్రాపర్టీ టాక్స్ ), ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, వివిధ లైసెన్స్ ఫీజులు మరియు ప్రకటనల (అడ్వర్టిసేమెంట్స్ ) ఫీజులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించవలసిందిగా కమిషనర్ గారు విజ్ఞప్తి చేశారు. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజ్ వ్యవస్థ బలోపేతం వంటి అభివృద్ధి కార్యక్రమాలు పన్నుల ద్వారా లభించే ఆదాయంతోనే నిర్వహించబడుతున్నాయి. అందువల్ల ప్రతి పన్నుదారుడు తన బాధ్యతగా భావించి బకాయిలు లేకుండా తక్షణమే చెల్లింపులు పూర్తి చేయవలసిందిగా కోరడమైనది. ప్రస్తుతం పురపాలక సిబ్బంది మొత్తం పన్నుల వసూళ్లలో నిమగ్నమై, ఇంటింటి సేకరణ, ఫీల్డ్ సందర్శనలు నిర్వహిస్తూ లక్ష్య సాధనకు కృషి చేస్తున్నారు. పట్టణ ప్రజలు సహకరించి సకాలంలో పన్నులు చెల్లించగలరని ఆశిస్తున్నామని కమిషనర్ తెలిపారు.



# ఆనంద ఓహ్వావాల మధ్య హోలీ వేడుకలు - మాజీ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్

**నీలగిరి వార్త చిన్న శంకరంపేట మార్చి 4 బుధవారం**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామంలో సాంప్రదాయాలకు చిహ్నంగా కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా కాముని పున్నమి వేల వసంత మాసంలో శీతాకాలం చివరి రోజుల్లో వసంత రుతువుకు సంకేతంగా జరుపుకునే, వేడుకే హోలీ అని మాజీ సర్పంచ్ పవన్ గౌడ్,అన్నారు. బుధవారం హోలీ సందర్భంగా ఈ కార్యక్రమంలో కోపరేట్ మాజీ చైర్మన్ చింతల సత్యనారాయణ , బక్కన గారి రమేష్, శంభుని రామ గౌడ్, మల్కానీ నర్సింలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు



# ఉచిత అంబలి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

## ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి విజ్ఞప్తి

**దండేపల్లి మార్చ్-04 నీలగిరి వార్త**

గుడిహత్నూర్ నుండి ఉట్నూర్ కు వెళ్ళే ప్రధాన రహదారిలో మాన్కపూర్ గ్రామం దగ్గర గల ఆదివాసి విజ్ఞాన కేంద్రం ఆవరణలో ఆదివాసి సేన గుడిహత్నూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ మరియు చలివేంద్రం ఏర్పాటు చేయటం జరిగినదని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. వేసవి కాలం ప్రారంభమవుతున్న కారణంగా ఒక నెల ముందుగానే ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపినారు. ఈ సందర్భంగా ఉట్నూర్ వైపు వెళుతున్న ప్రయాణికులు సోయం విక్రమ్, కుంర విఠల్ రావు, సర్పంచ్ భీం రావు, సంతోష్, కేశవ్ లతో కలిసి అంబలిని సేవించారు. అంబలి సేవించటం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆయన తెలిపినారు.



# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి బాల్య వివాహాలు నిర్మూలనే లక్ష్యం గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన చైల్డ్ మారేజి ఫ్రీ ఇండియా 100 రోజుల కార్యక్రమం లో భాగంగా తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయం లో ఐ.సి.డి.ఎస్ అద్వర్యం లో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన లీగల్ ప్రొటెక్షన్ అధికారిణి శ్రీ గౌరీ, జిల్లా పప్రొటెక్షన్ అధికారి అనంత్ ప్రదీప్, సీడీపీవో నాగలక్ష్మి తదితరులు మాట్లాడుతూ, బాల్య వివాహాలు అరికట్టేందుకు గ్రామ స్థాయిలో కమిటీ లు వేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఫోక్స్ యాక్ట్, గృహహింస చట్టం, చైల్డ్ మ్యారేజి యాక్ట్, గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.బాల్య వివాహాలు వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలు, మాతృ మరణాలు, శారీరక, మానసిక ఇబ్బందులు గురించి వివరించారు. వివాహ వయస్సు రాకుండానే సాంప్ర దాయాల పేరుతో చుట్టరికాలని వంక తో బాల్యం లోనే వివాహాలు జరిపే పరిస్థితులను గుర్తించి చట్టం దృష్టి లోకి తీసుకు రావాలని, చిన్న పిల్లలను మాయ మాటలు చెపి మోసం చేసే సంఘటనలను గుర్తించి ప్రొటెక్షన్ సెల్ దృష్టికి తీసుకు రావా లని తెలిపారు. బాల్య వివాహాలు లేని సమాజం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసు



కుంటుందని, దానిలో లో భాగంగానే అందరికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పలు కేంద్రాల టీచర్లు ఆయాలు, ఉమెన్ పోలీస్ రమాదేవి, మలకపల్లి, తాళ్లపూడి సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**తాళ్లరేవు, మార్చి 3 నీలగిరి వార్తా ప్రతినిధి**

మండలంలోని కోరంగి పంచాయతీ సీతారామపురం గుడ్డువానితూము కూడలి సమీపంలోని రాజేష్ కూల్ హోమ్ పాన్ షాప్ ప్రక్కన గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు కోరంగి ఎస్ ఐ పి సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధూళిపూడి చంద్రశేఖర్ అద్దెకు తీసుకున్న బోచ్చు లక్ష్మీనారాయణకు చెందిన డాబా ఇంటి పైన సుమారు 35-.40 సంవత్సరాలు వయస్సు ఉన్న మగ శవం గుర్తించామని తెలిపారు. శవం పై ఎర్రటి రంగు పై నల్ల రంగు డిజైన్ కల టీషర్ట్, నలుపు రంగు ప్యాంటు ఉందన్నారు. ఎడమ చేతికి స్టీల్ కడియం, ఎడమచేతి బ్రోటన వేలుకి స్టీల్ ఉంగరం, కుడి చేయి మణికట్టు వద్ద నలుపు రంగు రబ్బర్ బ్యాండ్, కాళ్ళ దగ్గర తెలుపు రంగు 2 ప్లాస్టిక్ చెప్పలు ఉన్నాయని తెలిపారు. కోరంగి విఆర్ఓ శ్రీ వల్లి అలివేలు మంగ ఇచ్చిన ఫిర్యాదిపై కోరంగి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఆర్ శివప్రసాద్ అనుమానస్థితి మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు. మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించామని తెలిపారు. చనిపోయిన వ్యక్తి ఆచూకీ తెలిసినచో కోరంగి పిఎస్ ఎస్ఐ సెల్ నెంబర్ 94407 96558 కు తెలియజేయాలని ఎస్ ఐ కోరారు.



# మానవతా స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహాయం





**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

చాగల్లు చాగల్లు-కొవ్వూరు మానవత స్వచ్ఛంద సంస్థ నెలవారీ సమావేశంలో కలవలపల్లి మానవతావాదులు మరియు మానవత తరుపున సబ్బంశెట్టి రాంబాబునకు శస్త్రచికిత్స అనంతరం కుటుంబ పోషణ భారం అవడంతో ఒక నెలసరిపడా బియ్యం,సరుకులు మరియు రు.10 వేలు ఆర్థిక సహాయం , చిక్కాల గ్రామ మానవతావాదుల సూచనతో రంతు మంగతాయారు కాలుకు ఇన్ఫెక్షన్ సోకి శస్త్రచికిత్స చేసి తొలగించడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని మానవత్వంతో ఆకుటుంబానికి రు.5 వేల చెక్కు, ఊనగట్ల మానవతావాదుల సూచనతో కొలమూరి సోమాలమ్మ మరియు యండపల్లి సత్యవతి కుటుంబాలకు రు.5 వేల రూపాయల చెక్ లను వారి కుటుంబ సభ్యులకు అందజేశామని ఈ నెలవారీ సమావేశం చాగల్లు మండలం చిక్కాల మానవతావాదుల సహకారంతో ఏర్పాటు చేసినట్లు సుమారు 55 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారని అతిథులుగా సుంకర రాయుడు, కొడవలి సత్యనారాయణ, చిటికెన పెంటారావు, డైరెక్టర్స్ బోర్డు చైర్మన్ ఆలపాటి లక్ష్మణరావు, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ రావిపాటి రాధాకృష్ణ, ప్రెసిడెంట్ జుజ్జవరపు వెంకటకృష్ణ ప్రసాద్, సెక్రటరీ పర్వతని సూరిబాబు, ట్రజరర్ జుట్టా కృష్ణమూర్తి, గ్రామ కన్వీనర్లు పి. శ్రీనివాసరావు, కె.సూర్యనారాయణ, ఆలపాటి సత్యనారాయణ, నిట్ల సూరిబాబు, కుటుంబ సభ్యులు, సభ్యులు ఆత్మీయులు పాల్గొన్నారని ప్రెసిడెంట్ జుజ్జవరపు వెంకటకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# సుమశ్రీకి మహిళా కీర్తిరత్న అవార్డు

**తాళ్లరేవు, మార్చి 4 నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లరేవు మండలం గాడిమొగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ సహాయ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న భూపతి సుమశ్రీకి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన "మహిళా కీర్తిరత్న అవార్డు" వరించింది. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీ కళావేదిక, సవ్యసాచి గ్రూప్స్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఇచ్చే ఈ అవార్డు మార్చి 3 మంగళవారం విజయవాడ సర్వోత్తమ గ్రంథాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో అందున్నట్లు సుమశ్రీ బుధవారం స్థానిక మీడియా కు తెలిపారు. శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం, జాతీయ కార్యదర్శి డాక్టర్ పార్థసారథిల నుండి ఈ అవార్డు స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు. సాహిత్య రంగంలో కనపరచిన ప్రతిభ, నిబద్ధత, సేవలను గుర్తించి అవార్డు ఇచ్చిన సంస్థల నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే పలు అవార్డు లు అందుకున్న సుమశ్రీ ఈ అవార్డు వహించడం పట్ల మండల విద్యాశాఖ అధికారులు మంగాయమ్మ , ఉమా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.




# ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త ఉండాలి...

## మెప్మా డైరెక్టర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హెప్సీబా

**తాడేపల్లిగూడెం మార్చి 4**

**నీలగిరి వార్తా ప్రతినిధి**

ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త ఉండాలంటూ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ హెప్సీబా తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మెప్మా కార్యాలయం నందు ఎంఎస్ఎంఇ రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ హెప్సీబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి హెప్సీబా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త ఉండాలని అందుకు అనుగుణంగా మెప్మా అధికారులు మహిళలకు బ్యాంక్ ద్వారా రుణాలు అందించి వ్యాపారవేత్తలుగా తయారు చేయాలని పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మెప్మా కార్యాలయంలో ప్రతి మహిళను ఆర్థికంగా బలపడేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెప్మా ఎల్డీఎం నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ బ్యాంకుల నుంచి సబ్సిడీ రూపంలో వచ్చే లోన్స్ ను మహిళలు వినియోగించుకొని వ్యాపార వేత్తలుగా ఎదగాలని కోరారు లోన్ల




విషయం లో ఎవరికైనా ఇబ్బంది కలిగితే మెప్మా కార్యాలయం నందు సంప్రదిస్తే లోనుకు తగిన సహాయం అందించగల మని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ మంగపతి, మెప్మా స్పెషలిస్ట్ నాని బాబు, మెప్మా సి ఎం ఎం సుధాకర్, మెప్మా సీవోస్, ఆర్పిలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజన కుటుంబ పెద్దలు మృతి చెందిన కుటుంబాలకు జెకె ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ రూ 12000. వేల రూపాయలు వితరణ

**చింతూరు నీలగిరి వార్తా ప్రతినిధి మార్చి 4**

మండలంలోని వివిధ కారణాలవల్ల మృతి చెందిన ఆదివాసి గిరిజన పేద కుటుంబాల వారికి గురువారం తెలుగుదేశం మండలాధ్యక్షులు జే కే సి ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ 4 కుటుంబాలకు గాను ఒక్కొ కుటుంబానికి రూ 3000 వేల రూపాయలు చొప్పున మొత్తం రు. 12000 వేల రూపాయలను అందజేశారు. చట్టి గ్రామానికి చెందిన సవలం లక్ష్మయ్య కుటుంబం పెద్ద మృతి చెందడంతో కూతురు గిరిజకు 3000 వేల రూపాయలు, చట్టి గ్రామానికి చెందిన చిచ్చడి గంగమ్మ మృతి చెందడంతో తు ర్రం చంద్రయ్యకు 3000 వేల రూపాయలు అందజేశారు. రింగల గ్రామానికి చెందిన సోయం కాంతమ్మ మృతి చెందడంతో భర్త సోయం పంతులుకు మూడు వేల రూపాయలు అందజేశారు.చట్టి గ్రామానికి చెందిన సమ్మక్క కు 3000 రూ.. అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అనిగి చంద్రయ్య, తుర్రశీ చిన ముత్తయ్య. పీ. సాల్మాన్ రాజు, బొక్కిలి రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.




# భవిష్యత్తులో మంచి నాయకత్వ లక్షణాలు మెరుగు పరచుకోవాలి - ఎమ్మెల్యే బొమ్మిడి

**నర్సాపురం మార్చి 4 నీలగిరి వార్తా ప్రతినిధి**

నరసాపురం నియోజకవర్గం, మొగల్తూరు మండలం, ముత్యాలపల్లి గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఈరోజు ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును సమీపంగా తెలుసుకునే అరుదైన అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు శాసనసభ సమావేశాలను సందర్శించడం గర్వకారణం. ప్రజాస్వామ్య వ్యవస్థ ఎలా పనిచేస్తుందో ప్రత్యక్షంగా అవగాహన పొందడం ద్వారా వారు భవిష్యత్తులో మంచి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడంతో పాటు బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి ప్రేరణ పొందుతారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక అవగాహనను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు అలాగే మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, పులపర్తి రామాంజనేయులు తదితరులు కూడా హాజరయ్యారు.



# శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ కి భారీ విరాళం

**ఐ.పోలవరం, మార్చి 4 నీలగిరి వార్తా ప్రతినిధి**

నిత్య కల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ కి బుధవారం భక్తుడు భారీ విరాళం అందించారు. భీమవరం వాస్తవ్యులు పసుపులేటి చంద్రశేఖర్ రు 50116 ( యాభై వేల నూట పదహార్లు) భారీ విరాళం శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ కి అందించారు. ఈసందర్భంగా దాతను స్వామి చిత్రపటం, శేష వస్త్రం, ప్రసాదం అందించి సత్కరించారు. ఆలయ అర్చకులు దాతకు ప్రత్యేక దర్శనం అందించారు. ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, సహాయ కమీషనర్ కార్యనిర్వాహణాధికారి వి. సత్యనారాయణ దాతను అభినందించారు. నిత్యం స్వామి వారి ఆలయంలో రాత్రి కల్యాణానికి విచ్చేసే భక్తులకు శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ ద్వారా నిత్యాన్నదాన పథకాన్ని దేవస్థానం ఏర్పాటు చేసింది. ప్రతిరోజూ వందల మంది భక్తులు నిత్యాన్నదానంలో పాల్గొంటూఉంటారు. ఈ సందర్భంగా సహాయ కమీషనర్ మాట్లాడుతూ స్వామి వారికి సమర్పించే కానుకలు, మొక్కుబడులు, అలాగే నిత్యాన్నదాన విరాళాలు ఆన్లైన్ ద్వారా చెల్లించే అవకాశం ఉందని దేవాదాయశాఖ అధికారిక వెబ్సైట్ ద్వారా స్వామి వారి ఆలయాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు.

